


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

ఆదివారం 15 డిసెంబర్ 2024 17 పేజీలు


# చిల్లర కాంటాలతో మోసాలు..?

## - ఊరురా తిరుగుతున్న దళారీలు..!

## - రైతన్నలను నిలువున దోచుకుంటున్న వ్యాపారులు




సూర్య, కోనరావుపేట

2లో



పత్తి కొనుగోలు కోసం వాహనాలను వెంట వేసుకొని మధ్య దళారీలు ఊరూరా తిరుగుతున్నారు. దీంతో రైతన్నలు బెంబేలెత్తి పోతున్న వైనం మండలంలో నెలకొంది.రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలంలో 28 గ్రామాలు, గిరిజన తండాలు ఉన్నాయి. గత సంవత్సరం వరిలో విపరీతమైన దోమకాటు రావడంతో రైతులు వరి వేయడానికి వెనుకడుగు వేశారు. ఈసంవత్సరం పత్తిపై రైతులు మక్కువ చూపినట్లు రైతుల ద్వారా తెలిసింది. జులై ఆగస్టు నెలలో అతివృష్టి, అనావృష్టికి పత్తి పంటలు పాక్షికంగా దెబ్బతిన్న పరిస్థితి ఉంది. దసరా తర్వాత పత్తి పంట దిగుబడి రావడంతో రైతులు మొదటి రకం పత్తికి అమ్ముకోవాలని సరైన ధర రావాలని కోరుకుంటున్నారు. దీంతో పత్తి వ్యాపారులు చిల్లర కాంటాలతో ఊరూరా తిరుగుతూ రైతులను వలలో వేసుకునే ప్రయత్నంలో ఉన్నారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యలను నిర్దేశించుకోవాలి

## - ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్

## - మల్లాపూర్ గురుకులంలో కామన్ డైట్ లంచ్ లో కలెక్టర్ కోయ శ్రీ హర్షతో కలసి పాల్గొన్న విప్

సూర్య ధర్మారం

విద్యార్థులు ఉన్నత లక్ష్యలను నిర్దేశించు కోవాలి అని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.శనివారం ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ధర్మారం మండల ంలోని బాలికల మినీ గురుకుల పాఠశాల, మల్లాపూర్ లోని సాంఘిక సంక్షేమ గురుకులాలను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి (మిగతా 2లో)





## విద్యార్థులకు పౌష్టికాహారం అందించడమే

# సర్కార్ లక్ష్యం

2లో

- మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

సూర్య, గన్నేరువరం




# క్రీడలతో మానసిక ఉల్లాసం

## - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

సూర్య రాజన్న సిరిసిల్ల

క్రీడలతో మానసిక ఉల్లాసం లభిస్తుందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.శనివారం రాజన్న సిరి సిల్ల జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియంలో శ్రీ చైతన్య స్కూల్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన జోనల్ స్పోర్ట్స్ మీట్‌లో ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, సిరిసిల్ల నియోజకవర్గ (మిగతా 2లో)



# చిల్లర కాంటాలతో మోసాలు..?

**సూర్య కోనరావుపేట**

పలువురు దళారీలు రైతుల వద్దకు వెళ్లి కొనుగోలుచేస్తున్నారు. తూకాల్లో మోసాలకు పాల్పడుతూ రైతులను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నట్లు తెలుస్తుంది.చిల్లర వ్యాపారులు తండాలలో తిరుగుతూ బస్తాల మూటలతో కాంటాల్లో పెట్టి జోకుతున్నారని, క్వింటా కొక్కంటికి 30 కేజీల తరుగు పేరుతో మోసం చేస్తున్నారని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. సీసీఐ కొనుగోలు కేంద్రంలో మొదటి రకం పత్తికి క్వింటాకు రూ. 7520ధర పలుకుతుండగా, వ్యవసాయ మార్కెట్లో పత్తి కొత్త దానికి రూ. 6840 ధర పలుకుతుంది. మధ్య ధళారీలు మాత్రం రైతులను మభ్యపెడుతూ మాయమాటలు చెబుతూ కేవలం రూ.6,500 కొంటున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇంత జరుగుతున్నా ఎవరుపట్టించుకోనే పరిస్థితి లేదని వారు ఆరోపించారు. అంతేగాక కోనరావుపేట మండలంలో ప్రైవేటు వ్యాపారులు కొనుగోలు మొదలు పెట్టి ఎలాంటి లైసెన్స్ లేకుండా రైతులను మధ్య దళారీలు మోసం చేస్తూ అప్పనంగా దోచుకుంటున్నారని పలువురు ఆరోపించారు. రైతులు తెచ్చిన పెట్టుబడులకు పండిన పంటలకు సరసమైన ధర రాక ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. ఇంత జరుగుతున్నా మండల అధికారులు, వ్యవసాయ శాఖ, మార్కెటింగ్ శాఖ పట్టించుకోకపోవడంలో ఆంతర్యం ఏమిటని పలువురు రైతులు ప్రశ్నిస్తున్నారు. చిల్లర కాంటాలనుఅరికట్టాలని, మధ్య దళారీ వ్యవస్థపై చర్యలు తీసుకోవాలని రైతులు ప్రభుత్వాన్నికోరుతున్నారు.

## మధ్య దళారీలపై చర్యలు తీసుకోవాలి..

**- గోగురి ప్రతాప్ రెడ్డి, రైతు బంధు సమితి మాజీ మండల కన్వీనర్**

చిల్లర కాంటాల పేరుతో రైతులను మోసం చేస్తున్న మధ్య దళారీలు, వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని రైతు బంధు సమితి మాజీ మండల కన్వీనర్ ప్రతాప్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇటీవల కాలంలో వర్షాలకు, అతివృష్టి అనావృష్టి కి పంటలు దిగుబడి రాక తెచ్చిన పెట్టుబడులు తీరక ఇబ్బందులు పడుతున్న రైతులను ఆదుకోవాల్సిన ప్రభుత్వాలు గాలికి వదిలేశాయని ప్రతాప్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.అంతేగాక పత్తి కొనుగోలు ప్రక్రియ లో కాంటాలలో దోపిడీ జరుగుతున్నా అధికారులు గుడ్లప్పగించి చూస్తున్నారే తప్పఎలాంటి చర్యలు తీసుకోకపోవడంలో అంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు.మార్కెటింగ్, వ్యవసాయ శాఖ, అధికారులు వెంటనే స్పందించాలని కోరారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యలను నిర్దేశించుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

సందర్శించారు.ప్రభుత్వం పెంచిన మెస్ చార్జీలకు అనుగుణంగా రూపొందించిన కొత్త డైట్ మెన్యూ ను ప్రభుత్వ విప్ జిల్లా కలెక్టర్ ప్రారంభిం చారు. పాఠశాలలోని విద్యార్థులు తల్లిదండ్రుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభ ుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ మంచి పౌష్టికాహారం తీసుకుంటేనే పిల్లల ఎదుగు దల నమోదు అవుతుందని, ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ ధైర్యం చేసి డైట్ చార్జీలను గణనీయంగా పెంచి, నూతన డైట్ ప్రవేశ పెట్టామని అన్నారు. డేట్ చార్జీలతో పాటు గతంలో 55 రూపాయలు ఉన్న కాస్మెటిక్ చార్జీల ను 175 రూపాయలకు, 75 రూపాయ్ాలను 275 రూపాయలకు, 62 రూపాయల నుంచి 200 రూపాయలకు పెంచడం జరిగింద్ని అన్నారు. వారం రోజులలో పిల్లలకు ఎటువంటి భోజనం పెట్టాలో తెలియజేస్తూ పక్కా మెనూ గురుకులాలలో సామాగ్రి భద్రపరి చేందుకు స్పష్టమైన ప్రోటోకాల్ ప్రభుత్వం తయారు చేసిందని అన్నారు. గత 15 సంవత్సరాలుగా ప్రజల సేవలో ఉన్నానని, 3 నుంచి 4 నెలల నుంచి జిల్లా అధికారులను హాస్టల్స్ కు ఇంచార్జి నియమించి మెన్యూ పర్యవేక్షించామని అన్నారు. హాస్టల్స్ లో ఉన్న ఇబ్బందులను జిల్లా అధికారులు గమనిస్తూ జిల్లా యంత్రాంగం పరిధిలో ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నారని , గురుకులాల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నందుకు కలెక్టర్ కు జిల్లా యంత్రాంగానికి ప్రభుత్వ విప్ కృతజ్ఞతలు తెలిపారు. గతంలో ఎన్నడు లేని విధంగా డైట్ చార్జీలను 40 శాతం, కాస్మెటిక్స్ చార్జీలను 200 శాతం పెంచడం వల్ల ప్రభుత్వంపై 400 కోట్లు అదనపు భారం పడుతుందని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా డైట్ మెన్యూ కి సంబంధించి వివరాలను బహిరంగంలో విడుదల చేస్తున్నామని అన్నారు. కామన్ మెన్యును తల్లిదండ్రులు పరిశీలించాలని , ఎక్కడ పాటించక పోయిన సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. చదువు చాలా గొప్పదని, కలెక్టర్ వంటి గొప్ప స్థానాలకు విద్య ద్వారా మనం చేరుకుంటామని , ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని సాధన కోసం కృషి చేయాలని ప్రభుత్వ విప్ సూచించారు. ప్రతి నెలా హాస్టల్స్ తనిఖీ చేసే మౌలిక వస్తువుల కల్పనకు కృషి చేయడం జరుగుతుందని అన్నారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ 8 సంవత్సరాల తరువాత డైట్ చార్జీలను ప్రభుత్వం పెంచిందని అన్నారు. ద్రవయోల్బణం కారణంగా ధరలు పెరగడంతో గురుకులాలలో కొంత ఆహార నాణ్యత తగ్గిందని దీనిని గమనించిన ప్రభుత్వం ప్రస్తుత ధరలకు అనుగుణంగా డేట్ చార్జీలు పెంచడం వల్ల ఆహార నాణ్యత మరింత మెరుగ్గా గురుకులాల్లో అమలు అవుతుందని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో గత నాలుగైదు నెలలుగా ప్రతి గురుకుల విద్యా సంస్థకు ఒక సీనియర్ అధికారిని ఇంచార్జి గా నియమించి ప్రతి వారం పాఠశాలను సందర్శించి భోజన నాణ్యత, గురుకులంలో అవసరమైన వస్తువులను గమనించి చర్యలు తీసుకుంటారని, దీనివల్ల పెద్దపల్లి జిల్లాలో అధికంగా ఎటువంటి దుర్ఘటనలు జరగలేదని కలెక్టర్ తెలిపారు. అనంతరం ప్రభుత్వ విప్, జిల్లా కలెక్టర్ ధర్మారం లోని బాలికల మినీ గురుకుల పాఠశాలను సందర్శించారు.మల్లారం లోని గురుకులంలో విద్యార్థులకు వేడి నీరు అందించేందుకు చర్యలు తీసుకుంటామని, ధర్మారం మేని గురుకుల పాఠశాలలో విద్యార్థులకు బెడ్లు అందించేందుకు నిధులు మంజూరు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో డిపిఓ వీర బుచ్చయ్య, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# న్యూ కమాన్ డైట్ కు ప్రభుత్వం శ్రీకారం

**- అన్ని హస్టళ్లలో ఒకే తరహా భోజనం - ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**



**సూర్య వేములవాడ**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ ెట్టిన న్యూ కమాన్ డైట్ ద్వారా అన్ని హస్టళ్లలో ఒకే తరహా భోజనం అందించడం జరుగుత్ుందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న న్యూ కమాన్ డైట్ కార్యక్రమాన్ని వేములవాడ పట్టణం లోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షి యల్ ఎడ్యుకేషనల్ స్కూల్(గర్ల్స్ మానాల) లో రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని వంట గది, బియ్యం కూరగాయలను పరిశీలిం చారు. అనంతరం పాఠశాలలో కామన్ డైట్ మెనూ ను ప్రారంభించి, విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి సరదాగా నృత్యాలు చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం పక్షాన సంవత్సర కాలం పూర్తి చేసు కున్న సందర్భంగా గురుకులాల్లో చదువుతున్న ఎస్సి ఎస్టీ బీసీ మైనారిటీ హాస్టల్ లలో బలమైన ఆహారాన్ని అందించడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మంత్ర ులు ,ఎమ్మెల్యేలు ఈరోజు హాస్టల్ లలో సందర్శిస ్తున్నారని వివరించారు. గురుకులాల్లో చదువుతున్న 8 లక్షల మంది బలమైన ఆహారం అందించాలని నిపుణులైన డాక్టర్ ల సమక్షంలో డైట్ మెనూ ఏర్పాటు చేసుకుంటున్నా మని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గురుకాల్లో ఒకే రకమైన డైట్ ను నేడు ప్రారంభం చేశామని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఒక పండుగ వాతావరణ ంలో ఈ కార్యక్రమం చేపట్టారు. పాఠశాలలోనే 15 మంది విద్యార్థులకు ఒక గ్రూపుగా తీసుకొని వారి ఏ సబ్జెక్టుల వారీగా రివ్యూలు నిర్వహిం చాలని ఆదేశించారు. రాష్ట్రం లోని విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేలా ప్రత్యేక ప్రణాళికను రూపొందిస్తు ఒదన్నారు. గతంలోనే ఐటిఐ లను ఏటీసీలుగా అప్డేట్ చేయడం జరిగిందని గుర్తు చేశారు. త్వరలోనే 25 ఎకరాల్లో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషితో గురుకులాల్లో 40 శాతం డైట్ చార్జీలు 200 శాతం కాస్మొటిక్ చార్జీలు పెంచామని వెల్లడించారు. గతంలో మూడు నుంచి ఏడవ తరగతి వరకు రూ. 950 డైట్ చార్జీలు ఉండగా, నేడు రూ. 1330గా ,8 నుంచి 10 వ తరగతి వరకు రూ.1100 ఉండగా నేడు రూ. 1540, ఇంటర్ నుండీ పీజీ వరకు రూ. 1500 ఉండగా నేడు రూ.2100 ప్రభుత్వం పెంచిందని తెలిపారు. గతంలో ఉన్న కాస్మోటిక్ చార్జీలను మూడు నుంచి ఏడవ తరగతి వరకు కాస్మోటిక్ చార్జీలు 55 ఉండగా నేడు 175గా ,8 నుండీ 10 వ తరగతి వరకు 75 ఉండగా నేడు 275 కు పెంచడం జరిగిందన్నారు. ఇప్పటి వరకూ 120 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారాని వెల్లడించారు. ఏటీసీల్లో చదివిన విద్యార్థులకు భవిష్య త్తులో స్కిల్స్ పెంపొందించడంతోపాటు ఉద్యోగ అవకాశాలు మెరుగ్గా ఉంటాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, తహసిల్దార్ మహేశ్, సీఐ వీరప్రసాద్, మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేశ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పౌష్టికాహారం అందించడమే సర్కార్ లక్ష్యం

**- ఆహార కల్తీకి అవకాశం ఇవ్వం**

**- మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి**

**సూర్య గన్నేరువరం**

విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శనివారం గన్నేరువరం మండలం గుండ్లపల్లిలోని మహాత్మ జ్యోతిబా గురుకుల బాలికల పాఠశాలలో నూతనంగా కామన్ డైట్ మెనూ అమలు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ సంక్షేమ హాస్టళ్లు, ఆశ్రమ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం కామన్ డైట్ మెను రూపొందించి ఇవాళ్టి నుంచి అమలు పరుస్తోందన్నారు. దీనివల్ల రాష్ట్రంలోని దాదాపు 8 లక్షల మంది విద్యార్థులకు ప్రయోజనం పొందుతున్నారని అన్నారు.విద్యార్థుల వసతి గృహాలు, అద్దె భవనాల సమస్యలే కాకుండా ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల సమస్యలను పరిష్కరించే విధంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తున్నదని ఎమ్మెల్యే చెప్పారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే కాంగ్రెస్ కర్తవ్యమని డాక్టర్ కవ్వంపల్లి పేర్కొన్నారు ప్రభుత్వం డైట్ మెనూలో నిర్ణయించిన మేరకు కార్యక్రమానికి ముందు విద్యార్థులు నిర్వహించిన విన్యాసాల ప్రదర్శన ఆహూతులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి రామానుజ చార్యులు, ప్రిన్సిపాల్ లావీన, యువజన కాంగ్రెస్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్నారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాతంగి అనిల్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్రీడలతో మానసిక ఉల్లాసం.

(మొదటి పేజీ తరువాయి)

ఇంఛార్జి కేకె మహేందర్ రెడ్డి తో కలసి పాల్గొన్నారు. ఒలింపిక్ జెండా ఆవిష్కరించి,జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడలను ప్రారంభించారు.ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అనంతరం ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ క్రీడల్లో రాణిస్తే జీవితంలో ఎంత పెద్ద ఇబ్బందులు ఎదురైన దృఢంగా ఉంటారని పేర్కొన్నారు.క్రీడల వల్ల మానసిక ఉల్లాసం శారీరక దృఢత్వం లభిస్తుందన్నారు. క్రీడాకారులు క్రీడల్లో పాల్గొనడానికి ఒక ప్రాంతం నుండి మరో ప్రాంతానికి ప్రయాణించడం వల్ల ఒక స్నేహపూర్వక వాతావరణం ఏర్పడుతుందని పేర్కొన్నారు. ఒకనాడు చదువుకుందాం అంటే సౌకర్యాలు ఉండేవి కావని, ఇప్పుడు సకల సౌకర్యాలు ఉన్నాయన్నారు. పాఠశాలలో పేద విద్యార్థులకు ప్రాధన్యత ఇవ్వాలన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని,రానున్న ఒలంపిక్ పోటీల్లో పాల్గొనడానికి రాష్ట్రంలో స్పోర్ట్స్ యూనివర్సిటీ ప్రారంభించడం జరుగుతుందన్నారు.సీఎం కప్ ద్వారా క్రీడాకారులను వెలికితీసి వారికి ప్రోత్సాహం అందించడం జరుగుతుందన్నారు.విద్యార్థులు విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలోను రాణించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ,మార్కెట్ కమిటీ చైర్మన్ వెల్మల స్వరూప తిరుపతి రెడ్డి,డైరెక్టర్ కమ్మం గణేష్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాస్,పాఠశాల ఏజీఎం రాజు,నాయకులు గడ్డం నర్సయ్య, బాలరాజు, టోనీ,దేవరాజు,పాఠశాల ప్రిన్సిపాల్ లు, ఉపాద్యాయుని ఉపాద్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## త్రీడీ ఆర్టిస్ట్‌ను అభినందించిన తెలంగాణ గవర్నర్

**సూర్య, సెంటినరీ కాలనీ**



పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం సెంటినరీ కాలనీ లోని మంథని జేఎన్టీయూ కళాశాలలో ఫ్యాకల్టీగా విధులు నిర్వహిస్తున్న ప్రముఖ అంతర్జాతీయ త్రీడీ ఆర్టిస్ట్ ఎస్.ఎస్.ఆర్. కృష్ణను తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ అభినందించారు. హైదరాబాద్ లోని రాజ్ భవన్ లో తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ను కలిసారు. కృష్ణ గీసిన త్రీడీ చిత్రాల్ని చాలా ఆసక్తిగా ఆయన తిలకించారు. దాదాపు 40 నిమిషాల పాటు త్రీడీ ఆర్ట్ గురించి అడిగి, ప్రత్యేకంగా అభినందించారు. మాయ సభ లోని మాయ కొలనుని త్రీడి లో చిత్రించి, గవర్నర్ ముందు కృష్ణ ప్రదర్శించారు. మహాభారత కాలం నాటి ఈ 3%ణ% ఆర్ట్ ను అభివృద్ధి చేయాలని, రాజ్ భవన్ లో కూడా ఒక త్రీడి ఆర్ట్ చేయాలని, రాజ్ భవన్ స్కూల్ లో త్రీడీ ఆర్ట్ అవగాహన వర్క్ షాప్ నిర్వహించాలని గవర్నర్ కృష్ణ కి సూచించారు. కృష్ణ రాసిన త్రీడీ డ్రాయింగ్ బుక్ ని కూడా చదివి, కృష్ణ కృషిని మెచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉషోదయ సూపర్ మార్కెట్ మేనేజింగ్ డైరెక్టర్ వెంకట నవీన్ పాల్గొన్నారు.



# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

రాజన్నసిరిసిల్ల

ఆదివారం 15 డిసెంబర్ 2024 3


# ఎల్లారెడ్డిపేట టు ఢిల్లీ

## - మండల కేంద్రంలో కళాకృతుల కార్ఖానా - అడ్డ కూలి నుంచి ఏ1 కాంట్రాక్టర్ దాకా

## - షేక్ అజీజ్ మార్గదర్శక ఎదుగుదల - ల్యాండ్ స్కేప్ గార్డెన్లకు కొత్త సొబగులు

**సూర్య, ఎల్లారెడ్డిపేట**

రాజన్న సిరిసిల్ల ఎల్లారెడ్డిపేట మండలం సింగారంకు చెందిన షేక్ అజీజ్ బతుకుదెరువు కోసం మూడు దశాబ్దాల క్రితం ముంబయ్ కి వెళ్లి అడ్డా కూలిగా బతికేళ్లదేసి శిల్పకలపై శిక్షణ పొంది రోజురోజుకు తన నైపుణ్యానికి పదును పెట్టి ఏ1 కాంట్రాక్టర్ గా ఎదిగి నేడు డిల్లీ, ముంబయ్, గుజరాత్, హైదరాబాద్ లాంటి మహానగరాల్లో తన కళాకృతుల ఏర్పాటు అందర్నీ అచ్చేరువు గొలుపుతున్నది. అజీజ్ ల్యాండ్ స్కేప్ గార్డెన్లు, చిల్డ్రన్ పార్కుల్లో తమ కార్ఖానాలో తయారు చేసిన శిల్పాలు ప్రజలను మంత్రముగ్ధుల్ని చేస్తున్నయి. అజీజ్ జీవితంలో ఎదురైన కష్టాలతో ఎదిగిన తీరుపై సూర్య ప్రత్యేక కథనం

**అజీజ్ కుటుంబ నేపథ్యం....**

ఎల్లారెడ్డిపేట మండలం సింగారంకు చెందిన షేక్ అజీజ్ మధ్యతరగతి కుటుంబం అదే గ్రామంలో జన్మించారు. చిన్నతనంలో వ్యవసాయ పనులు చేసిన అజీజ్ బతుకుదెరువు కోసం మూడు దశాబ్దాల క్రితం ముంబైలోని ఘట్కోపర్ కు వెళ్లినట్లు ఆయన తెలిపారు. మొదట అడ్డా కూలిగా రూ. 25 రూపాయలకు పని చేసిన తాను గోద్రెజ్ కంపెనీలో పార్కుల సుందరీకరణ పనులను నేర్చుకున్నట్లు తెలిపారు. అనంతరం సొంతంగా చిన్నచిన్న కాంట్రాక్ట్ లను చేస్తూ సబ్ కాంట్రాక్టర్ గా ఎదిగి ప్రస్తుతం ముంబాయి, పూనా, గుజరాత్ పట్టణాల్లో పార్కుల





సుందరీకరణ పనులను చేస్తూ తాను పుట్టి పెరిగిన తెలంగాణ ప్రాంతంలో చేయాలనుకున్న ఆలోచనతో తెలంగాణ రాష్ట్రంలో పార్కుల సుందరీకరణ చేద్దామని ఆలోచించి బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్యను కలిశారు. అప్పటికే తమ పూర్వీకుల నుంచి సింగారంలో ఆరాధించే దర్వేషావలి దర్గాను పలు శిల్పాలతో సుందరీకరించాడు. దీన్ని అప్పటి ఎంపీ వినోద్ కుమార్ కు సమాచారం ఇచ్చారు. సుందరీకరణ పనులను చూసి పనులను చేయడానికి సహకరించారు. దీంతో కరీంనగర్ జడ్పీ క్వార్టర్స్ పార్కు పనులను అప్పగించారు. అప్పటినుంచి తెలంగాణలో పేరెన్నిక గల ప్రతి పార్కు సుందరీకరణకు అజీజ్ కు పనులను అప్పగించారు. ప్రభుత్వం మారిన ప్రతి పేరు ఉన్న పార్కు, పట్టణ, నగర కూడలి, మైదానంలోని తమ కార్ఖానాలో తయారైన శిల్పాలను అధికారులు, నాయకులు ఎంచుకుంటున్నారు. సుమారు 150 మందికి పైగా కళాకారులు, కూలీలు, వెల్డర్లు, డ్రైవర్లకు ఉపాధి చూపించే స్థాయికి ఎదిగారు.

**అజీజ్ గుర్తింపు ఇలా.....**

ఎల్లారెడ్డిపేట మండలం సింగారం గ్రామం భిన్నత్వంలో ఏకత్వంగా విరజిల్లుతున్న గ్రామం అభ్యుదయ, ఆదర్శ భావాలు ఉన్న ఈ గ్రామంలో



ఆపదలో, ఆలోచనలో పంచుకునే మనస్తత్వం ఉన్న ప్రజలు ఉర్సు ఉత్సవాలను సైతం తమ పండుగులా నిర్వహిస్తారు. సింగారం-కోరుట్ల పేట దారిలో సింగారం నుండి 1.5 కిలో మీటర్ల దూరంలో దక్షిణం వైపు ఎత్తైన కొండపై 51 ఎకరాల విస్తీర్ణంలో దుర్వేషావలి దర్గా తారాస పడుతుంది. పక్కనే 80 ఎకరాల విస్తీర్ణంలో మైసమ్మ చెరువు ఉంటుంది. పుట్టిన ఊరుపై మమకారం ఉన్న షేక్ అజీజ్ శతబ్దాల చరిత్ర కలిగిన హజ్రత్ సయ్యద్ దుర్వేశ్ అలీషా ఖాద్రి దర్గా (దర్శాల గుట్ట) సహజ సిద్ధ సౌందర్యానికి కృత్రిమ కళాకండాల సొబగులు అద్ది శోభాయమానంగా తీర్చిదిద్దాలని అనుకున్నారు. అనుకున్నదే తడవుగా ఆధ్యాత్మిక భావనకు అద్దం పడుతూ ప్రకృతిరమణీయతకు సాంకేతికంగా తీర్చిదిద్దారు. ఏటా మార్చి- ఏప్రిల్ మాసంలో దర్గా నిర్వాహకులు షేక్ అజీజ్ లక్షల రూపాయల ఖర్చుతో ఉర్సు ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తారు. సహజత్వం ఉట్టిపడే వాటర్ ఫాల్స్, అడవిలో తిరిగే పులి, జింకలు, నెమల్లు, దర్గా ముందు గుర్రం కళాకృతులను ఏర్పాటు చేశాడు. దీన్ని చూసినా అధికారులు, నాయకులు రాష్ట్రంలోని ప్రధాన పట్టణాల్లో పార్కుల సుందరీకరణ కాంట్రాక్ట్ ను అజీజ్ కు అప్పగించగా అద్భుతాలు చేసి చూపించారు.

### అందరూ ఆదరించారు.....

నేను ముంబయ్‌కు ఎన్నో కష్టాలతో వెళ్లిన కూలీగా పనిచేసిన. చిన్న చిన్న పనులు పట్టుకొని పనిచేసిన. డిల్లి, గుజరాత్, ముంబాయ్‌లో పని చేయించిన గానీ మన రాష్ట్రంలో చేయాలనుకున్న. అప్పుడు కేటీఆర్ సాబ్ సహకారం ఇప్పుడు అందించగా కాంగ్రెస్ వాళ్లు కూడా సహకారం అందిస్తున్నారు.

**- షేక్ అజీజ్, సింగారం, ఎల్లారెడ్డిపేట**
**(పార్కుల సుందరీ కరణ కాంట్రాక్టర్)**



### చిన్నతనం నుంచే....

నేను మా సోదరుడి వద్ద 12 సంవత్సరాల వయసు నుంచి శిల్పాలు చేయడం నేర్చుకున్నాను. ముంబైలో 7 సంవత్సరాలు పని చేశాను. ప్రస్తుతం ఎల్లారెడ్డిపేటలో అజీజ్ సెట్ దగ్గర పనిచేస్తున్నాను. నన్ను బాగా ప్రోత్సహిస్తున్నారు. ఢిల్లీ, ముంబై, హైదరాబాద్ పార్కులు, కూడల్లలో మా కార్ఖానాలో తయారైన అనేక అందమైన శిల్పాలను పంపించాం. తెలంగాణలో పనిచేసే వారికి మంచి గుర్తింపు ఉంది.

**విశ్వజిత్ మౌర్య, ఉత్తర్ ప్రదేశ్, శిల్ప కళాకారుడు**
**(ఎల్లారెడ్డిపేట)**



## ఆశా వర్కర్ల బస్సు జాతా పోస్టర్ ఆవిష్కరణ

**సూర్య సిరిసిల్ల టౌన్**

ఆశ వర్కర్ల సమస్యలపై రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో డిసెంబర్ 15 నుంచి రాష్ట్రవ్యాప్తంగా చేపట్టనున్న ఆశా వర్కర్ల బస్సు జాత




జిల్లాలో విజయవంతం చేయడంపై ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అమృత్ లాల్ శుక్లా కార్మిక భవన్ సిఐటియు జిల్లా కార్యాలయంలో ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బదవేని మంజుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో జాత కరపత్రాలు,పోస్టర్ ను ఆవిష్కరించారు. అనంతరం సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ మాట్లాడుతూ ఫిబ్రవరిలో జరిగే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆశా వర్కర్లకు రాష్ట్ర ప్రభుత్వం 18,000 ఫిక్స్ వేతనం,పీఎఫ్, ఈఎస్ఐ,ఉద్యోగ భద్రత,పని భారం,ఇన్సూరెన్స్ రిటైర్మెంట్ బెనిఫిట్స్ తదితర సమస్యలపై వెంటనే పరిష్కరించాలనే డిమాండ్లతో డిసెంబర్ 15 నుండి 31 వరకు ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త బస్సుజాత చేపట్టడం జరుగుతుందని ఈ బస్సు జాత డిసెంబర్ 18వ తేదీ సిరిసిల్లకు చేరుకోవడం జరుగుతుందని డిసెంబర్ 18న సిరిసిల్ల అంబేద్కర్ చౌక్ వద్ద సభ ఏర్పాటు చేయడం జరిగిందని ఇట్టి సభను ఆశా వర్కర్లు విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షురాలు భారతి,గాయత్రి,చంద్రకళ, పోచమల్లు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి సేవలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**సూర్య వేములవాడ**



వేములవాడ పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో శనివారం ఆరట్టు మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొని, స్వామి వారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరిపై అయ్యప్ప స్వామి దీవెనలుండి ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో పాడి పంట బాగుండాలని వేడుకున్నారు.



## ఆర్ఎంపి, పిఎంపి ఆత్మీయ సమ్మేళనం

**- పాల్గొన్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**సూర్య బోయినపల్లి**



మండలంలోని ఆర్ఎంపి, పి.ఎం.పి భవనంలో మండల ఆర్ఎంపి ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పాల్గొని మాట్లాడుతూ ఆర్ఎంపి, పి.ఎం.పి సమస్యలు పరిష్కరించుటకు కృషి చేస్తానని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో మండల ఆర్ఎంపి పిఎంపి అధ్యక్షులు మంగళంపల్లి రాజేశం, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి, మండల మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిన ఎల్లేష్, వైస్ చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు ఉపేందర్,పిట్టల రమేష్ యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కౌడాగాని వెంకటేష్, యువజన మండల అధ్యక్షులు ఏనుగుల అనిల్ కుమార్, కాంగ్రెస్ నాయకులు గంగిపెల్లి లచ్చయ్య, ల్యాగల దేవయ్య,కొప్పుల నాగేష్, మేడదూల రాజేష్,శ్రీకాంత్ చారీ, లక్ష్మన్, ఎండి బాబు, పోరెడ్డి మల్లారెడ్డి, దిలీప్ రెడ్డి, ఆర్ఎంపి పిఎంపి మండల ప్రధాన కార్యదర్శి బిల్లా గణేష్, గౌరవ అధ్యక్షుడు వేముల అశోక్, ఉపాధ్యక్షుడు పచ్చునూరి సుధాకర్, కోశాధికారి లక్ష్మీనారాయణ,సంయుక్త కార్యదర్శి గడ్డం శ్రీనివాస్, సభ్యులు తదితరులున్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందిస్తాం

**- జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం**

**సూర్య చందుర్తి**



సంక్షేమ వసతి గృహంలో విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందిస్తామని జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ వసతి గృహాలు గురుకులాలు, మోడల్ స్కూల్లో డైట్ చార్జీలు పెంచగా విద్యార్థుల అందరికీ ఒకే మేను ప్రకారం భోజనం అందించాలని ప్రభుత్వం ఆలోచించిందన్నారు. విద్యార్థులకు ఫస్ట్ కాహారం చికెన్, వారానికి ఐదుసార్లు కోడిగుడ్లతో భోజనం అందించేందుకు కృషి చేస్తుందన్నారు.విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థుల యొక్క భోజనాన్ని పరిశీలించి సంతృప్తి పొందాలన్నారు.ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల బలోపేతం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక కృషి చేస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఎన్పీడీవో ప్రదీప్ నాయకులు గొట్టె ప్రభాకర్, పులి సత్యం విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## డైట్,కాస్మోటిక్ కాస్మోటిక్ చార్జీల పెంపు కార్యక్రమాన్ని ప్రారంభించిన గ్రంధాలయ చైర్మన్ సత్యనారాయణ గౌడ్

**సూర్య తంగళ్లపల్లి**



ఇందిరమ్మ కాలనీలో గిరిజన రెసిడెన్షియల్ పాఠశాలలో డైట్ కాస్మోటిక్ చార్జీల పెంపు ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా వసతి గృహంలో పరిసర ప్రాంతాలను సందర్శించి విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేస్తూ భోజనం ఎలా ఉందో అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం గౌడ్,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జలగం ప్రవీణ్, జిల్లా కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ మధుకర్,శ్రీకాంత్ గౌడ్, శ్యామ్,శ్రీనివాస్ యాదవ్, ప్రిన్సిపాల్ శకుంతల,ఉపాధ్యాయులు,విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడం కోసమే కామన్ డైట్

### - ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్

**సూర్య జగిత్యాల**



గురుకుల విద్యాలయాల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడం కోసమే కామన్ డైట్ కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభించిందని ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ అన్నారు. జగిత్యాల రూరల్ మండలం లక్ష్మీపూర్ గ్రామంలోని మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో శనివారం విద్యార్థులకు కొత్త డైట్ మెనూ ప్రారంభ కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాలను, వంటగదినీ పరిశీలించి, హాస్టల్ రోజువారీ డైట్ గైడ్ ను ఆవిష్కరించారు. క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులకు మెమొంటోలు అంద జేసి,విద్యార్థులు,పేరెంట్స్ తో కలిసి బొజనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన గురుకులాలు విద్యార్థులకు ఆంగ్ల మాధ్యమం, నాణ్యమైన వసతి సదుపాయాలు కల్పించాలని ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. కానీ ఏటా తరగతులు పెర గడం, విద్యార్థుల సంఖ్య పెరగడం, వసతి సౌకర్యాలు, సొంత భవనాలు లేక పోవడం వల్ల విద్యార్థులకు ఇబ్బంది గా మారిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో విద్యార్థులకు నాణ్యమైన వసతి, సౌకర్యాలు బొజనం కల్పించాలని ఉద్దేశంతో 100 కోట్ల తో ఇంటిగ్రేటెడ్ స్కూల్ కాంప్లెక్స్ మంజూరు చేయగా చల్‌గల్‌లో ఏర్పాటు చేయబోతున్నాం అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన బొజనం అందించాలని 40 శాతం డైట్ చార్జీలు పెంచిన ముఖ్యమంత్రికి విద్యార్థుల పక్షాన ధన్యవాదాలు తెలిపారు. ఎంపినీ కోరగానే జిల్లా కి నవదోయ పాఠశాల కూడా మంజూరు అయింది అని గుర్తు చేశారు. కాస్మొటిక్ చార్జీలు 75 నుండి 275 పెంచిన ముఖ్యమంత్రికి ధన్య వాదాలు తెలిపారు. విద్యార్థులకు విద్య తోపాటు క్రీడలు, సాంస్కృతిక కార్య క్రమాలు చాలా ముఖ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి,స్పెషల్ ఆఫీసర్ డా.నరేష్, ప్రిన్సిపాల్ చైతన్య,మాజీ సర్పంచ్ లు చెరుకు జాన్, గంగన్న,నాయకులు నక్క ఇంద్రయ్య,నక్కల రవీందర్ రెడ్డి, ఏలేటి రాజీ రెడ్డి,సత్తి రెడ్డి, పురీ పాటి రాజీ రెడ్డి, చంద్ర రెడ్డి,మాజీ సర్పంచ్ బోనగిరినారాయణ, సుధాకర్, బాపు రెడ్డి, ప్రభాత్ సింగ్ ఠాగూర్,వంశి,యం ఏ అరిఫ్, రాజేష్, నాయకులు, విద్యార్థుల తల్లి దండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## సిఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్సీ ఎల్ రమణ

**సూర్య జగిత్యాల**



జగిత్యాల పట్టణం లోని 33వార్డుకు చెందిన వోల్లెం రాయమల్లుకి సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన రూ.60,000 చెక్కును, 4వార్డుకు చెందిన చిలుక భూలక్ష్మికి రూ 15,000 విలువ గల చెక్కులను జగిత్యాలలో ఎమ్మెల్సీ కార్యాలయంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎమ్మెల్సీ ఎల్ రమణ శనివారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దావ సురేష్, బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షులు గట్టు సతీష్, వొళ్ళెం మల్లేశం, శీలం ప్రవీణ్, వొళ్ళాల గంగాధర్, బుర్ర శ్రీధర్ గౌడ్,బత్తిన ప్రణయ్ దీప్, చిగుర్ల భగవాన్ రాజ్, నీలి ప్రతాప్, చెట్టే రమేష్, బండారి మల్లయ్య, పుల్ల గట్టయ్య, ఎన్నమనేని సాయి చరణ్ రావు తదిరులు పాల్గొన్నారు.

## మోహన్ బాబు పై కఠిన చర్యలు తీసుకోవాలని

**- ఉమ్మడి మేడిపల్లి ప్రెస్ క్లబ్**

**సూర్య మేడిపల్లి**



జల్పల్లి ఫాం హౌస్‌లో టీవీ9 రిపోర్టర్ రంజిత్ పై జరిగిన దాడి ఘటనలో సినీ నటుడు మోహన్ బాబు ను వెంటనే అరెస్టు చేసి చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ శనివారం రోజు ఉమ్మడి మేడిపల్లి మండల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మేడిపల్లి మండల ఎస్సై శ్యామ్ రాజ్ కు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఉమ్మడి మేడిపల్లి మండల ప్రెస్ క్లబ్ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు నోముల నరసింహారెడ్డి,చింతకింది లక్ష్మీ పతి లు మాట్లాడుతూ సమాజంలో నాల్గవ పిల్లర్ గా ఉన్న మీడియా జర్నలిస్టు లపై మోహన్ బాబు దాడికి పాల్పడటం హేయమైన చర్య అని అభివర్ణించారు.గత కొంత కాలంగా మంచు కుటుంబం లో జరుగుతున్న వివాదాలను పరిష్కరించుకోవాలి కానీ వార్త కవరేజ్ కు వెళ్లిన వారిపై దాడులకు పాల్పడటం సరికాదని అన్నారు. దాడులకు పాల్పడే వారిపట్ల కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కఠిన చట్టాలు తీసుకువచ్చి అమలుచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మార్గం మహేష్, ఎదులాపురం దయాకర్,నీలగిరి ప్రవీణ్ రావు,మామిడి ఆంజనేయులు, భక్కురి నరేష్,వెల్మలపెల్లి చిరంజీవి,ఎం డీ.రఫీ,ఎం డీ.రహీం, కుందా రఘు ప్రభాకర్‌లు పాల్గొన్నారు.

## ఆలయ మెట్లు ప్రారంభోత్సవం

**సూర్య పెగడపల్లి**



మండలంలోని బతకపల్లి కొచ్చేరువు గుట్ట భక్తాంజనేయ స్వామి ఆలయానికి కింది నుండి గుట్టపై పైకి 10 లక్షల వ్యయంతో మెట్లు నిర్మించారు. నూతనంగా నిర్మించిన మెట్లను శనివారం దాత కట్కం అనిల్ కుమార్ సరిత, సనత్, విశ్వంత్ కరీంనగర్ వాస్తవ్యులు పూజలు చేసి రిబ్బన్ కట్ చేసి మెట్లను ప్రారంభోత్సవం చేశారు. అనంతరం ఆలయ పూజారులు నాగరాజు శ్రీనివాసచార్య, దాతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి శాలువాతో సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శోభారాణి, మాజీ ఎంపిటిసి జైపాల్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, చింతకుంట్ల శ్రీనివాస్, నిమ్మ రాజయ్య, లచ్చ గౌడ్, రవి, శంకర్, పెంట నరేందర్, బాలుసాని అనిల్ మడిగెల తిరుపతి , పోరండ్ల శ్రీనివాస్, పి. విష్ణు వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పశుఘనాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్యశిబిరం

**సూర్య గొల్లపల్లి**



గొల్లపల్లి మండలంలోని గోవిందపల్లి గ్రామంలో శనివారం ఉమ్మడి జిల్లా పశుఘనాభివృద్ధి సంస్థ ఈవో సత్యప్రసాద్ రెడ్డి జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ మనోహర్ ఆదేశానుసరం ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ శిబిరంకి స్థానిక పశువైద్యధికారి డాక్టర్ రవీందర్, గోపాల మిత్ర సూపెర్వైజర్ షాధుల్లా హాజరై వివిధ వ్యాధులకు వైద్యం చేయడం ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన సెక్స్ సోర్టెడ్ సెమెన్ (లింగ నిర్ధారణ అయిన వీర్యం)గురించి రైతులకు వివరించడం జరిగింది. ఈ సెమెన్ ఆవులకు గేదెలకు వేయించడం వల్ల కేవలం ఆడ దూడలే పుడతాయి దీంతో రైతు పాల ధ్వారా ఆర్థికంగా వృద్ధి చెందుతాడని వివరించడం జరిగింది. శిబిరం లో 140 పశువులు రాగా 57 ఏదకి రానివాటికీ గర్భసంచి పరీక్షలు నిర్వహించడం జరిగింది. 4 గేదెలకు కృత్రిమ గర్భధారణ చేయడం జరిగింది. 9 గేదెలలో గర్భకోశ వ్యాధులకు చికిత్స చేయడం జరిగింది. 49 దూడలకు నట్టాలనివారణ మందులు వేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో వి ఎల్ వో మధుమోహన్, గోపాలమిత్రలు రవీందర్, శ్రీకాంత్, రైతులు ఎం.మల్లారెడ్డి, ఈ మల్లేశం, మహేష్, తిరుపతిరెడ్డి, వై రమేష్, విద్యాసాగర్ పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థికి పౌష్టికాహారం అందించడమే ప్రభుత్వ ధ్యేయం

**సూర్య,రాయికల్**



చదువుకునే ప్రతి విద్యార్థికి పౌష్టికాహారాన్ని అందజేయడమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం వసతి గృహాలలో నూతన మెనూ ప్రకటించిందని రాయికల్ తహసిల్దార్ ఎంఏ ఖయ్యూం,మండల విద్యాధికారి రాఘవులు అన్నారు. మండలంలోని ఓడ్డే లింగాపూర్ మినీ గురుకుల పాఠశాలలో,ఉప్పు మడుగు గ్రామంలోని కస్తూర్బా విద్యాలయం,అల్లిపూర్ లోని బాలుర గురుకుల పాఠశాలలో నూతన మెను విధానాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న ప్రతి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ హాస్టల్కు ఒకే పద్ధతి విధానాన్ని అమలు చేసి,ప్రారంభాన్ని ఒక పండుగ వాతావరణంగా జరపడం శుభ పరిణామం అని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వానికి పిల్లలు,వారి తల్లిదండ్రులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.పిల్లల నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. అధికారులు పిల్లలతో కూర్చొని సహ పంక్తి భోజనం చేశారు. అలాగే కస్తూర్బా విద్యాలయంలో విద్యార్థుల యొక్క ప్రతిభ పాటవాలను గుర్తించి అధికారులు అభినందించారు.అనంతరం విద్యార్థినిలకు దుప్పట్లు దుస్తులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ గణేష్, అల్లిపూర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ స్వప్నకుమారి,డిప్యూటీ వార్డెన్ కృష్ణ సాగర్, పాఠశాల వార్డెన్ హెచ్ ఎం శ్రీలత, ఆర్ఐ పద్మయ్య, పి ఆర్ ఏ.ఈ ప్రసాద్,తాజా మాజీ సర్పంచ్ పాలకుర్తి రవి, పంచాయతీ సెక్రటరీ గ్రామ నాయకులు డిఎస్ గౌడ్, శంకర్ నాయక్, తిరుపతి నాయక్, నరేందర్ నాయక్,గంగాధర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.



## మృతుల కుటుంబాలకు ఎమ్మెల్సీ ఎల్ రమణ పరామర్శ

**సూర్య జగిత్యాల**



జగిత్యాల పట్టణంలోని 1వ వార్డు కు చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దయ్యాల మల్లారెడ్డి తల్లి నరవ్వ, 37 వ వార్డుకు చెందిన చేని నగేష్, పోచమ్మ వార్డు కు చెందిన చెట్టే మహేష్ ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్సీ ఎల్ రమణ శనివారం పరామర్శించారు. వారి వెంట పట్టణ అధ్యక్షులు గట్టు సతీష్, వొళ్ళెం మల్లేశం, చిగుర్ల భగవాన్ రాజ్, నీలి ప్రతాప్, దయ్యాల మహేష్, చెట్టే రాజం, పుల్ల గట్టయ్య, చెట్టే రమేష్, కృష్ణమూర్తి, దయ్యాల రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## సి ఎం సహాయ నిధి చెక్కు పంపిణీ

**సూర్య జగిత్యాల**



జగిత్యాల పట్టణంలోని 23వ వార్డుకు చెందిన చింత గంగాధర్ కు సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన 60,000/- వేల రూపాయల విలువగల చెక్కును జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్ లో జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ శనివారం అందజేశారు. వారి వెంట మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, నాయకులు అడువాల లక్ష్మణ్ ,కౌన్సిలర్ జుంబర్తి రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గురుకులంలో డైట్ మెనూ ప్రారంభం

**సూర్య మల్లాపూర్**



ప్రభుత్వం పెంచిన మెస్ చార్జీలకు అనుగుణంగా రూపొందించిన కొత్త డైట్ మెనూను మండల కేంద్రం లోని మినీ గురుకుల పాఠశాలలో శనివారం డిప్యూటీ తహసీల్దార్ డి. శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీ ప్రియాంక లు ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆరోగ్యవంతంగా ఎదిగే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించి చర్యలు తీసుకుందన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి మద్యాహ్న భోజనం చేసారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అంతడపుల పుష్పలత నర్సయ్య, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎలాల జలపతి రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నారాయణ రెడ్డి, ఆర్ఐ సురేష్ కుమార్, ఉపాధ్యాయ బృందం సుమలత, శ్రీలత, సులోచన, జ్యోతి, అరుణ, వనిత తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల అభ్యున్నతే కాంగ్రెస్ ధ్యేయం

**- ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు - గింజ కటింగ్ లేకుండా వరి ధాన్యం కొనుగోలు**

**- కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే విజయ రమణారావు**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

పేద ప్రజల అభ్యున్నతే కాంగ్రెస్ ధ్యేయమని, రాష్ట్రంలోని ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లును మంజూరు చేస్తామని పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. శనివారం కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో తాహసిల్దార్ కార్యాలయం ఆవరణలో తాహసిల్దార్ ఎండి వకీల్ ఆధ్వర్యంలో మండలం లోని 15 మంది కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు రూ 15 లక్షల ఒక వెయ్యి 740 రూపాయల చెక్కులను పంపిణీ చేశారు. ముందుగా చెక్కుల పంపిణీ వచ్చిన ఎమ్మెల్యేకు తహసిల్దార్ ఎండి వకీల్ తమ బృందంతో కలిసి స్వాగతం పలికి శాలువాలతో సన్మానించారు. ఈ





సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ వివాహం జరిపిన కుటుంబాలకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ కొంతలో కొంత అండగా ఉంటుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఇచ్చిన మాట ప్రకారం 6 గ్యారంటీ లను అమలు చేస్తూ, సన్న వరి ధాన్యానికి బోనస్ రూ 500 అందించామని, సంక్రాంతికి రైతు భరోసా అందిస్తామన్నారు. పెద్దపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా ఎక్కడ కూడా వడ్ల గింజ కటింగ్ లేకుండా కొనుగోలు చేసి రైతుల ఎకౌంట్లో డబ్బులు జమ చేశామన్నారు. సన్నబడ్లు సాగు చేసుకున్న రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం బోనస్ అందిస్తుందన్నారు. గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం నిరుపేదలకు ఇండ్లు మంజూరు చేస్తామని మోసం చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి పేదవారు ఇల్లు కట్టుకోవడానికి రూ 5 లక్షలు మంజూరు చేస్తామన్నారు. అనంతరం కాల్వ శ్రీరాంపూర్ నూతన తహసిల్దార్ భవన నిర్మాణానికి రూ 50 లక్షలు మంజూరయ్యాయని త్వరలోనే పనులు ప్రారంభిస్తామన్నారు. అధికారులు స్థానిక నాయకులతో కలిసి తహసిల్దార్ భవన నిర్మాణ స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమం లో తాహసిల్దార్ ఎండి వకీల్, శ్రీరాంపూర్ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, మాజీ జెడ్పిటిసి లంక సదయ్య, డిటి గర్రెపల్లి శంకర్, వైస్ చైర్మన్ సబ్బని రాజమల్లు, ఆర్ ఐ లు ఎండి అజీమ్, బండ రాజేందర్, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు, నాయకులు ఈద సత్యనారాయణ రెడ్డి, బంగారు రమేష్, గాజన వేన సదయ్య, ఎండి మునీర్,మాదాసి సతీష్, అరెల్లి రమేష్, అటికం శంకర్ గౌడ్, అల్లం దేవేందర్, ఏనగంటి రవి, శివరామకృష్ణ, రామచంద్రం, సునీల్ రావు తదితరులు ఉన్నారు.

# విద్యార్థులకు పౌష్టికాహారం అందించేలా కామన్ డైట్ కార్యక్రమం అమలు

**- 40% డైట్ చార్జీలు, 200% కాస్మెటిక్ చార్జీలను ప్రజా ప్రభుత్వం పెంచింది**

**- పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ డి. వేణు**

**సూర్య మంథని**

రెసిడెన్షియల్ పాఠశాలలో చదివే విద్యార్థులకు పౌష్టికాహారం అందించే దిశగా ప్రభుత్వం కామన్ డైట్ కార్యక్రమాన్ని లాంచ్ చేసిందని జిల్లా అదనపు కలెక్టర్ డి. వేణు అన్నారు. శనివారం అదనపు కలెక్టర్ మంథని లోని మైనారిటీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి విద్యా బోధన, వసతి సౌకర్యాలపై అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం పెంచిన మెస్ చార్జీలకు అనుగుణంగా తయారు చేసిన కొత్త డైట్ మెన్యూను అదనపు కలెక్టర్ డి.వేణు ప్రారంభించి, విద్యార్థినులతో కలిసి భోజనం చేశారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రపంచంతో పోటీపడే విద్యార్థులను తయారు చేసేందుకు ప్రజా ప్రభుత్వం దృఢ నిశ్చయంతో అడుగులు వేస్తుందని, మంచి పౌష్టికాహారం తీసుకుంటేనే పిల్లల దేహ దారుఢ్యం, మేదస్సు, ఎదుగుదల నమోదు అవుతుందని అన్నారు. ప్రభుత్వం అమలు చేసే కార్యక్రమాలను పూర్తిస్థాయిలో వినియోగించుకుంటూ విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. డైట్ చార్జీలను 3 నుంచి 7వ తరగతి విద్యార్థులకు 950 నుంచి 1330 రూపాయలకు, 8 నుంచి 10వ తరగతి




విద్యార్థులకు 1100 నుంచి 1540 రూపాయలకు, ఇంటర్ నుంచి పీజీ విద్యార్థులకు 1500 నుంచి 2100 రూపాయలకు ప్రజా ప్రభుత్వం పెంచిందని, అదేవిధంగా కాస్మెటిక్ చార్జీలను బాలికలకు 7వ తరగతి వరకు 55 నుంచి 175 రూపాయల వరకు, 11 సంవత్సరాల వయస్సు పై గల బాలికలకు 75 నుంచి 275 రూపాయలకు, బాలురు 7వ తరగతి వరకు 62 నుంచి 150 రూపాయల వరకు, 11 సంవత్సరాల వయస్సు పై గల బాలురు 62 నుంచి 200 రూపాయలకు పెంచినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. వైద్యులతో సంప్రదించి పిల్లల ఆరోగ్యంగా ఎదిగేందుకు అవసరమైన పోషకాలు అందించేలా కామన్ డైట్ కార్యక్రమం అమలు చేస్తున్నామని అన్నారు. విద్యార్థులకు ప్రపంచ స్థాయిలో సౌకర్యాలు కల్పించేందుకు యంగ్ ఇండియా సమీకృత విద్యాలయాలను ప్రభుత్వం నిర్మిస్తుందని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో పిల్లలకు కల్పించే సౌకర్యాలు తల్లిదండ్రులకు తెలియాలనే ఉద్దేశంతో ఈ రోజు వారిని ఆహ్వానిస్తున్నామని అన్నారు. గురుకులాలకు గ్రీన్ ఛానల్ ద్వారా వెంటనే బిల్లులు చెల్లించేలా చర్యలు చేపట్టామని, ఇక పై నాణ్యతతో కూడిన వస్తువులు మాత్రమే సరఫరా చేయాలని, ఎక్కడ నాణ్యత లోపించిన ఉపేక్షించకుండా కఠిన చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. పాఠశాలలో పరిశుభ్రతకు ఎక్కడ లోటు లేకుండా ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ఇంట్లో తల్లిదండ్రులు పిల్లలను ఎంత జాగ్రత్తగా చూసుకుంటారో, ఉపాధ్యాయులు అంతే జాగ్రత్తగా చూసుకోవాలని, మన గురుకులాల్లో చదివే పిల్లల పట్ల మనం బాధ్యతతో ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## డైట్ చార్జీలు పెంచి విద్యార్థులకు కడుపు నింపిన సీఎం

**- డైట్ మెనూ ప్రారంభించిన మంథని మున్సిపల్ చైర్పర్సన్ పెంద్రు రమ**

**సూర్య మంథని**

పేద విద్యార్థులకు డైట్ చార్జీలు పెంచి కడుపు నింపి సీ.ఎం దేవుడయ్యాడని మంథని మున్సిపల్ చైర్పర్సన్ పెంద్రి రమ అన్నారు. గిరిజన సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాల బాలికలు, మంథిని లో



ప్రభుత్వం పెంచిన డైట్ మెనూను చైర్మన్ ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ బాగా చదువుతు, తల్లిదం డ్రులకు, చదివే పాఠశాలకు మంచి పేరు తేవాలని, విద్యార్థుల కళ్ళలో ఆనందం, ముఖంలో చిరునవ్వు చూస్తుంటే అధ్యాపకుల విద్యాభ్యాసం బాగానే ఉన్నట్లు అర్థమవుతుందని వివరించారు. తదనంతరం విద్యార్థినుల తలిదండ్రులు మరియు విద్యార్థునిలతో కలిసి సహాపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బానయ్య, డిఎల్ పిఓ సతీష్ కుమార్, జూనియర్ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ శ్రీలత, మున్సిపల్ కౌన్సిలర్లు వీకే రవి, కుర్ర లింగయ్య, హనుమంతు, ఎంపీవో, డిప్యూటీ వార్డెన్ సుమన, శైలజ అరుణశ్రీ, విశ్వశాంతి సువర్ణ, రజిత, మమత, శ్వేత, విద్యార్థుల తల్లిదండ్రులు, బోధ నేతర సిబ్బంది పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణానికి భూమి పూజ

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలోని పాండవుల గుట్ట సమీపంలో అయ్యప్ప సేవ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించే అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. వేద పండితుల మంత్రోత్సవాల మధ్య అయ్యప్ప స్వాముల భజన మధ్య ప్రత్యేక హెూమాలు, ప్రత్యేక పూజలు నిర్వహించి భూమి పూజ నిర్వహించారు. ఈనెల 16న అయ్యప్ప ఆలయం నిర్మించే స్థలంలో అయ్యప్ప సేవా సంఘం ఆధ్వర్యంలో మహా పడిపూజ నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. మండలంలోని భక్తులు అధిక సంఖ్యలో హాజరై పడిపూజను విజయవంతం చేయాలని కోరారు. అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణానికి దాతలు ముందుకు రావాలని అయ్యప్ప సేవా సంఘం సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో అర్చకులు ఈశ్వర్ శర్మ, అయ్యప్ప సేవా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఇన్సూరెన్స్ చెక్కు అందజేత

**సూర్య-పెద్దపల్లి రూరల్**

స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీ కరీంనగర్ బ్రాంచ్ నుండి తీర్థాల రవీందర్ (మూలసాల) అడ్వైజర్ చేతుల మీదుగా పెద్దపల్లి మండలం ములసాల గ్రామానికి చెందిన సారంపల్లి రమేష్ కూతురు చక్రవర్షిణికి లక్ష రూపాయల చెక్కు అందజేశారు. చక్రవర్శినికి జ్వరం వచ్చి కరీంనగర్ ప్రవేట్ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం కోసం వెళ్లగా 5 రోజుల తర్వాత క్లెయిమ్స్ అయింది. సారంపల్లి చక్రవర్షిణి ఫెవర్ బిల్లు 1,00,000/- క్లెయిమ్ చెక్కు అందించడం జరిగిందని అడ్వైజర్ రవీందర్ తెలిపారు.



## క్రిస్మస్ క్యారల్స్ ప్రారంభం

**సూర్య మంథని**



మంథని పట్టణంలోని సీయోను ప్రార్థన మందిరం ఆధ్వర్యంలో క్రిస్మస్ క్యారల్స్‌ను అట్టహాసంగా ప్రారంభించారు. శనివారం మంథని మండలం లోని ఆరెంద, మల్లారం, శాస్త్రులపల్లి గ్రామాల్లో క్రిస్మస్ క్యారల్స్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రిస్మస్ కేకులు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. క్రీస్తు జన్మ ప్రాముఖ్యతను విశ్వాసులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ మిషన్స్ ఇండియా ప్రధాన కార్యదర్శి అంకరి కుమార్, పాస్టర్లు వల్లూరి ప్రభాకర్, దూడ మహేష్, మంథని మార్క్, గద్దల రాజేష్, సంఘ పెద్దలు ఎంకే జోసఫ్, మంథని ప్రసాద్, అందే రమేష్, రామగిరి కుమార్, నాగరాజుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీ కళాశాలలో కొత్త డైట్ మెను ప్రారంభం

**సూర్య-పెద్దపల్లి రూరల్**




మండలం లోని రాఘవపూర్ మైనార్టీ జూనియర్ కళాశాలలో ప్రభుత్వం పెంచిన మెస్ చార్జీలకు అనుగుణంగా తయారు చేసిన కొత్త డైట్ మెను ను జిల్లా సంక్షేమ శాఖ అధికారి రంగా రెడ్డి ప్రారంభించారు. ఈ ఆయన మాట్లాడుతూ మంచి పౌష్టికాహారం తీసుకుంటేనే పిల్లల దేహ దారుఢ్యం, మేదస్సు ఎదుగుదల నమోదు అవుతుందని అన్నారు. ప్రభుత్వం అమలు చేసే కార్యక్రమాలను పూర్తిస్థాయిలో వినియోగించుకుంటూ విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. డైట్ చార్జీలను 3 నుంచి 7వ తరగతి విద్యార్థులకు 950 నుంచి 1330 రూపాయలకు, 8 నుంచి 10వ తరగతి విద్యార్థులకు 1100 నుంచి 1540 రూపాయలకు, ఇంటర్ నుంచి పీజీ విద్యార్థులకు 1500 నుంచి 2100 రూపాయలకు ప్రజా ప్రభుత్వం పెంచిందని, అదేవిధంగా కాస్మెటిక్ చార్జీలను బాలికలకు 7వ తరగతి వరకు 55 నుంచి 175 రూపాయల వరకు, 11 సంవత్సరాల వయస్సు పై గల బాలికలకు 75 నుంచి 275 రూపాయలకు, బాలురు 7వ తరగతి వరకు 62 నుంచి 150 రూపాయల వరకు, 11 సంవత్సరాల వయస్సుపై గల బాలురు 62 నుంచి 200 రూపాయలకు పెంచినట్లు తెలిపారు. ఈ కార్యక్ర మం లో ప్రిన్సిపాల్ అస్మా జబీన్, టీచర్లు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# రక్షణను స్మరించుకుంటూ విధులు నిర్వర్తించాలి

## - మనకు ఒక కుటుంబం ఉందని మదిలో మెదులాలి
## - ఎక్స్ ప్లోజివ్, ఆర్జీ-3, సేఫ్టీ జీఎంలు బైద్య, సుధాకర్ రావు, గుప్తా

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థలో ప్రతి ఉద్యోగి రక్షణను స్మరించుకుంటూ విధులు నిర్వర్తించాలని, మనకు ఒక కుటుంబం ఉందని మదిలో మెదులాలని సింగరేణి ఎక్స్ ప్లోజివ్ & క్వాలిటీ జీఎం డెబ్బులాల్ బైద్య, ఆర్జీ-3 జీఎం నరేంద్ర సుధాకర్ రావు, రామగుండం రీజియన్ సేఫ్టీ జీఎం కే. హెచ్. ఎన్. గుప్తాలు అన్నారు. ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-2 ఉపరితల గనిలో 55వ వార్షిక భద్రతా పక్షోత్సవాలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. సింగరేణి సంస్థ వ్యాప్తంగా ఈ నెల 9 నుంచి 21 వరకు నిర్వహిస్తున్న 55వ వార్షిక భద్రతా పక్షోత్సవాలను పురస్కరించుకొని రామగుండం-3 ఏరియా లోని ఓసీపీ-2 ఉపరితల గనిలో భద్రతా తనిఖీ బృందం కన్వీనర్ డెబ్బులాల్ బైద్య, సభ్యులు పర్యటించారు.వీరికి ముందుగా ప్రాజెక్టు అధికారులు, ఉద్యోగులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో తనిఖీ బృందం కన్వీనర్ డెబ్బులాల్ బైద్య మాట్లాడుతూ ఉద్యోగులు భద్రతపై ఏ మాత్రం అశ్రద్ధ వహించరాదని, అనుక్షణం అప్రమత్తతో ఉంటూ భద్రతతో విధులు నిర్వహిస్తూ ఉత్పత్తి లక్ష్యాలను సాధించుకోవాలని అన్నారు. గతంలో జరిగిన ప్రమాదాలు, సంఘటనలను దృష్టిలో ఉంచుకుని ఏ మాత్రం నిర్లక్ష్యం వహించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అందరం కలిసికట్టుగా పనిచేస్తూ సింగరేణి సంస్థను ప్రమాద రహిత సంస్థ గా తీర్చిదిద్దాలని అన్నారు. గత ఏడాది వార్షిక భద్రతా పక్షోత్సవాల్లో సాధించిన బహుమతి (రోలింగ్ షీల్డ్) ను అందజేసి అభినందించారు. అదేవిధంగా ఈ వార్షిక భద్రతా పక్షోత్సవాల సందర్భం గా నిర్వహించిన వివిధ ట్రేడ్ టెస్టులలో విజేతలుగా నిలిచిన ఉద్యోగులకు బహుమతి ప్రధానం చేశారు. తదుపరి రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు మాట్లాడుతూ ఉద్యోగులందరికి భద్రతపై అవగాహన కల్పించడం కోసం ప్రతి సంవత్సరం ఈ భద్రతా పక్షోత్సవాలను నిర్వహించడం జరుగుతుందని, అధికారులు, సూపర్వైజర్లు ఉద్యోగులకు భద్రత పట్ల మరింత అవగాహన కల్పించాలని కోరారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు తనిఖీ బృందాన్ని, ఉద్యోగులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. తదనంతరం గనిలోకి వెళ్లి పని స్థలాల్లో చేపడుతున్న భద్రతా చర్యలను పరిశీలించారు. వాటికి సంబంధించిన వివిధ రికార్డులను తనిఖీ చేశారు. కార్యక్రమంలో రామగుండం రీజియన్ సేఫ్టీ జనరల్ మేనేజర్ కె.హెచ్.ఎన్.గుప్తా, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఎం.ఆర్.సీ.రెడ్డి, కోట రవీందర్ రెడ్డి, ప్రాజెక్ట్ ఆఫీసర్ చిట్టి వెంకట రమణ, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ యం.రామ్మోహన్, ప్రాజెక్ట్ ఇంజనీర్ ఎం.ఎన్. వి.ఏ.చంద్రశేఖర్, మేనేజర్ కె.వి.రామారావు, సేఫ్టీ ఆఫీసర్ ఆసిఫ్ యాసిన్, తనిఖీ బృందం సభ్యులు షేక్ మిన్హాజుద్దీన్, వీరన్న, ఎల్.దయాకర్, యం.ప్రసాద్, పి.ఆదినారాయణ, యం.మురళి కృష్ణ, యం.డి. మొహిద్దీన్ సాధిక్, ఆర్.వేంకటేశ్వర్లు, కత్తుల రాజు, పిట్ సెక్రెటరీలు కె.వెంకటస్వామి, ఆర్.మనోహర్, సేఫ్టీ కమిటీ సభ్యులు, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్లు, ఉద్యోగులు పాల్గొన్నారు.






## పిల్లల ఉజ్వల భవిష్యత్తుకై కామన్ డైట్ అమలు

**- ఎమ్మెల్యే విజయ రమణారావు**

**సూర్య- సుల్తానాబాద్**



పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు తోడ్పడేలా ప్రజా ప్రభుత్వం కామన్ డైట్ కార్యక్రమాన్ని అమలు చేస్తుందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. శనివారం మండలం లోని భూపతి పూర్ బాలుర బిసి గురుకుల జూనియర్ కళాశాలను సందర్శించిన ఎమ్మెల్యే విజయ రమణా రావు ప్రభుత్వం పెంచిన మెస్ చార్జీలకు అనుగుణంగా రూపొందించిన కామన్ డైట్ మెన్యూ ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి విద్యా బోధన, వసతి సౌకర్యాలపై అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## కోరమండల్ కంపెనీ ఆధ్వర్యంలో మామిడి రైతులకు అవగాహన సదస్సు

**సూర్య, ధర్మారం**



ధర్మారం మండలం పత్తిపాక గ్రామంలో శనివారం నాడు కోరమండల్ కంపెనీ ఆధ్వర్యంలో మామిడి పంట రైతులకు కంపెనీ ప్రతినిధులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కోరమండల్ కంపెనీ జోనల్ మార్కెటింగ్ మేనేజర్ హుస్సేన్ బాషా మాట్లాడుతూ రైతులు మామిడి సాగులో తీసుకోవాల్సిన యాజమాన్య పద్ధతులను తెలుపుతూ మామిడి పంటలో క్రిమి కీటకాలను నిరోధించేందుకు ఏ సమయంలో ఏ మందులు ఎంత మోతాదులో పిచికారీ చేయాలో రైతులకు వివరించారు కోరమండల్ కంపినికి చెందిన పురుగు మందుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కోరమండల్ కంపెనీ సేల్స్ ఆఫీసర్ ప్రేమ్, హరీష్, సాయి కిరణ్, పత్తిపాక, నర్సింగాపూర్ గ్రామాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**సూర్య, ఓదెల**



మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు విజయ రమణారావు మండలంలోని పలు గ్రామాలకు చెందిన 72 మంది కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్దిదారులకు 72,08,352 రూపాయల విలువ గల చెక్కులను స్థానిక నాయకులతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివాహం జరిగి ఆ కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలవాలని ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం కల్యాణ లక్ష్మి ద్వారా ఆర్థిక సహాయం చేస్తుందని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఇప్పటివరకు ఆరు గ్యారెంటీలను అమలు చేస్తుందని ఆయన అన్నారు. రైతు రుణమాఫీ, సన్న వడ్ల కు 500 బోనస్ తో పాటుగా రానున్న సంక్రాంతికి రైతు భరోసా కూడా అందిస్తామన్నారు. పెద్దపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా ఎక్కడ ఒక గింజ కటింగ్ లేకుండా వరి ధాన్యం కొనుగోలు చేసి రైతుల అకౌంట్లో డబ్బులు జమ చేసామన్నారు. వచ్చే సీజన్లో సన్న రకాలు సాగు చేసుకునే రైతులకు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం బోనస్ అందిస్తుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ప్రతి నిరుపేద కుటుంబానికి ఇంద్లు లేనివారికి ఇందిరమ్మ ఇల్లు త్వరలో మంజూరు చేస్తామన్నారు. ఈ సందర్భంగా ఓదెల గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే విజయ రామారావు ప్రారంభించారు. కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు మండల పార్టీ అధ్యక్షుడు ప్రేమ్ సాగర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ ఆళ్ళ సుమన్ రెడ్డి , తహసిల్దార్ యాకన్న, బైరి రవి మాజీ సర్పంచ్ ధీల్లి శంకర్, పార్టీ కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ రైతు సంఘం అధ్యక్షుడు మృతి

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం పన్నూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ రైతు సంఘం అధ్యక్షుడు గొల్లపెల్లి మధు శుక్రవారం రాత్రి మృతి చెందారు. గత రెండు రోజుల క్రితం క్రిమి సంహారక మందు తాగగా వరంగల్ చికిత్స పొందుతూ మృతి చెందారు. ఆయన మృతి పట్ల పలువురు సంతాపం వెళ్లబుచ్చారు.

## మెడికల్ కళాశాలకు వృద్ధురాలి మృతదేహం దానం

**సూర్య-గోదావరిఖని**

ఇక్కడి సింగరేణి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ప్రభుత్వ వైద్య కళాశాల కు ఓ వృద్ధురాలి మృతదేహాన్ని ఈశ్వరకృప వృద్ధుల ఆశ్రమ ప్రతినిధులు దానం చేసి వారికి సమాజం పట్ల ఉన్న బాధ్యతను చాటుకున్నారు. వైద్య విద్యార్థుల ప్రయోగాలు చేసుకునేందుకు వీలుగా మృతదేహాన్ని సదాశయ ఫౌండేషన్, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అనాటమీ విభాగంకు శనివారం అప్పగించారు. ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వాహకులు పీటి స్వామీ మాట్లాడుతూ రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని వీర్లపల్లి గ్రామ సమీపాన ఉన్న ఈశ్వరకృప వృద్ధుల ఆశ్రమంలో ఎనెడ్డి లక్ష్మీ (78) అనే కంటి చూపులేని వృద్ధురాలు గత 11నెలలుగా తమ వద్ద ఉంటుందని తెలిపారు. రొడ్డు పక్కన దీనస్థితిలో ఉన్న ఈ వృద్ధురాలిని పోలీసులు గుర్తించి తమ వద్ద చేర్చడం జరిగిందని, ఆశ్రమంలో అందరితో సరదాగా ఉండే సదరు వృద్ధురాలు శనివారం తెల్లారుజామున మృతి చెందినట్లు చెప్పారు. గతంలో సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేత్ర, అవయవ, దేహదానంపై అవగాన కార్యక్రమం నిర్వహించగా, తన మరణానంతరం కూడా దేహాదానం చేస్తానని ఆమె అంగీకారాన్ని ప్రకటించినట్లు తెలిపారు. ఆ వృద్ధురాలి కోరిక మేరకు ఇక్కడి ప్రభుత్వ వైద్య కళాశాలకు దానం చేయడానికి ఆశ్రమ నిర్వాహకులు ముందుకు రావడం జరిగిందని, ముందుగా లక్ష్మీ పార్థివ దేహానికి ఆశ్రమంలోని వృద్ధులు, నిర్వాహకులు ఘనంగా నివాళుర్పించారు. అనంతరం ప్రత్యేక అంబులెన్స్ లో ప్రభుత్వ మెడికల్ కళాశాలలోని అనాటమీ డిపార్ట్మెంట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కల్పనకు అప్పగించారు. ఈ సందర్భంగా అనాటమీ విభాగంలో లక్ష్మీ పార్థివ దేహానికి సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి సీహెచ్.లింగమూర్తి, కమాన్ పూర్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సానా రామకృష్ణారెడ్డి, సదాశయ ఫౌండేషన్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి కె.ఎస్.వాసు, పట్టణ ప్రధాన కార్యదర్శి బొల్ల చంద్రశేఖర్, ఆశ్రమ డైరెక్టర్లు సత్తయ్య, సుంక లింగమూర్తి, బట్టల వెంకటయ్య, రామచంద్ర రావు, మాధవ రెడ్డి, ప్రొఫెసర్లు, మెడికో విద్యార్థులు, సెక్యూరిటీ సిబ్బంది గౌరవ వందనం చేసి నివాళులర్పించారు.

## పంచాయితీ కార్మిక సమస్యలపై కదం తొక్కుదాం

**- కారోబార్ల సంఘం అధ్యక్షుడు భూమయ్య**

**సూర్య, సెంటినరీ కాలనీ**



గ్రామాల్లో పంచాయతీ కార్మిక సమస్యలపై కదం తొక్కుదమని కమాన్ పూర్ కారోబార్ల సంఘం అధ్యక్షుడు బర్ల భూమయ్య పిలుపునిచ్చారు. శనివారం కమాన్ పూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆవరణలో పంచాయతీ కార్మికుల సమావేశం నిర్వహించారు. ఈ నెల 17 న జరిగే చలో అసెంబ్లీ సమావేశం నకు కమాన్ పూర్ మండల పంచాయతీ కార్మికులు అందరూ కలిసికట్టుగా విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అలాగే పంచాయతీ కార్మికులకు సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కారోబార్లు మంగ సంతోష్, దుర్గం రాజు, సాగర్ల నరేష్, కుమార్,మరల రమేష్, అగ్గిమల్ల సంతోష్, బుస సాకేత్, మండల విజేందర్ పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి విజ్ఞాన ప్రదర్శనకు వాణి వర్ధార్థులు

**సూర్య, సెంటినరీ కాలనీ**



విద్యార్థుల్లో దాగిన సృజనాత్మక నైపుణ్యలను వెలికి తీసేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన జిల్లాస్థాయి సైన్స్ ఫెయిర్ లో సెంటినరీ కాలనీ లోని వాణి సెకండరీ స్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరచి రాష్ట్రస్థాయి ప్రదర్శనకు ఎంపికయ్యారు. ఈ మేరకు ఎన్టీపీసీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ నెల 11,12,13 తేదీల్లో ఆర్ బివిపి మరియు ఇన్స్పైర్ సంయుక్త నిర్వహించిన జిల్లా స్థాయి విజ్ఞాన ప్రదర్శన లో తమ సత్తా చాటారు. పలు విభాగాల్లో నిర్వహించిన ఈ ప్రదర్శనల్లో రిసోర్స్ మేనేజ్మెంట్ రైతు కాంతి విభాగంలో పాఠశాల పదోవ తరగతి విద్యార్థిని ఆర్.సహస్ర, డిజాస్టర్ మేనేజ్మెంట్ విభాగంలో 9వ తరగతి విద్యార్థులు ఆర్.ఉమేష్, జి. సాయి రాహుల్, నేచురల్ ఫార్మింగ్ విభాగంలో జి.రినేష్లు ప్రథమ స్థానంలో, కమ్యూనికేషన్ విభాగంలో ఎం.హర్ష ద్వితీయ స్థానంలో నిలిచారు. క్విజ్ పోటీలలో బి.జాగృతి ప్రథమ స్థానంలో నిలిచారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఈ ప్రదర్శనను ప్రదర్శనను పర్యవేక్షించగా జిల్లా విద్యాధికారి డి.మాధవి చేతుల మీదుగా మెమెంటోలను అందుకున్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరచి రాష్ట్ర స్థాయి ప్రదర్శన కు ఎంపికైన విద్యార్థులను వాణి సెకండరీ పాఠశాల కరస్పాండెంట్ దాసరి మనోహర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు జె.శ్రావణ్ కుమార్, పీఈటి తదితరులు పాల్గొన్నారు.

## రామగిరి సీఎం కప్ విజేతలు వీరే

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండల సీఎం కప్ విజేతలు వివరాలను ఎంపీడీఓ బిద్రి శైలజ రాణి వెల్లడించారు. వాలీబాల్ జూనియర్ బాలుర విభాగంలో బేగంపేట విన్నర్, రత్నాపూర్ కాకతీయ హై స్కూల్ రన్నర్గా నిలిచింది. వాలీబాల్ జూనియర్ బాలికల విభాగంలో బేగంపేట విన్నర్గా, కలవచర్ల రన్నర్గా, కబడ్డీ సీనియర్ విభాగంలో పన్నూరు విన్నర్గా, బేగంపేట రన్నర్గా,ఖో ఖో సీనియర్ విభాగంలో పన్నూరు విన్నర్గా నిలిచింది. రత్నాపూర్ గ్రామంలోని కాకతీయ హై స్కూల్ విద్యార్థులు వాలీబాల్ రన్నర్ గా నిలవడం పట్ల ఆ పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీధర్, పీఈటీ రంజిత్ కుమార్ లు విద్యార్థులను అభినందించారు.

### విద్యార్థులకు పౌష్టికాహారం అందించేలా

# కామన్ డైట్ కార్యక్రమం అమలు

## - 40% డైట్ చార్జీలు, 200% కాస్మెటిక్ చార్జీలను పెంచిన ప్రభుత్వం - జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

రెసిడెన్షియల్ పాఠశాలలో చదివే విద్యార్థులకు పౌష్టికాహారం అందించే దిశగా ప్రభుత్వం కామన్ డైట్ కార్యక్రమాన్ని ప్రారంభించిందని జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ అన్నారు. జిల్లా కేంద్రంలోని భవాని నగర్ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలను, మల్యాల మండలంలోని తాటి పెల్లి ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూల్, పెద్దాపూర్ గురుకుల పాఠశాల ను కలెక్టర్ సందర్శించారు. అనంతరం పెద్దాపూర్ గురుకుల పాఠశాలలో విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి విద్యా బోధన, వసతి సౌకర్యాలపై అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం పెంచిన మెస్ చార్జీలకు అనుగుణంగా తయారు చేసిన కొత్త డైట్ మెన్యూను జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ ప్రారంభించారు. ప్రజా ప్రభుత్వంలో పిల్లలకు కల్పించే సౌకర్యాలు తల్లిదండ్రులకు తెలియాలనే ఉద్దేశంతో ఈ రోజు వారిని ఆహ్వానిస్తున్నామని అన్నారు. ప్రభుత్వం నేటి నుండి నూతన డైట్ మెస్ చార్జీలు పెంచడం జరిగిందని, వాటిని అమల్లోకి వచ్చిందని. విద్యార్థులకు రుచికరమైన భోజనం అందించాలని పిల్లలతోపాటు ఉపాధ్యాయులు కూడా కలిసి భోజనం చేస్తారని తెలిపారు. విద్యార్థులకు రుచికరమైన భోజనం అందించడం కోసమే ప్రభుత్వం ఈ కార్యక్రమం



చేపట్టడం జరిగిందని అన్నారు. కచ్చితంగా మెనూ ప్రకారం భోజనాన్ని అందిస్తూ రిజిస్టర్ నమోదు చేస్తూ పాటించాలని సూచించారు రోజువారి భోజనం బాగుందా లేదా అని విద్యార్థుల కమిటీ ద్వారా ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తూ నాణ్యమైన ఆహారాన్ని అందించాలని ఆదేశించారు. విద్యార్థులందరూ మంచిగా చదువుకొని పాఠశాలకు ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని వారు అన్నారు. గురుకులాలకు గ్రీన్ ఛానల్ ద్వారా వెంటనే బిల్లులు చెల్లించేలా చర్యలు చేపట్టామని, ఇక పై నాణ్యతతో కూడిన వస్తువులు మాత్రమే సరఫరా చేయాలని, ఎక్కడ నాణ్యత లోపించిన ఉపేక్షించ కుండా కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. పాఠశాలలో పరిశుభ్రతకు ఎక్కడ లోటు లేకుండా ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ఇంట్లో తల్లిదండ్రులు పిల్లలను ఎంత జాగ్రత్తగా చూసుకుంటారో, ఉపాధ్యాయులు అంతే జాగ్రత్తగా చూసుకోవా లని, మన గురుకులాల్లో చదివే పిల్లల పట్ల మనం బాధ్యతతో ఉండాలని తెలిపారు. డైట్ చార్జీలను 3 నుంచి 7వ తరగతి విద్యార్థులకు 950 నుంచి 1330 రూపాయలకు, 8 నుంచి 10వ తరగతి విద్యార్థులకు 1100 నుంచి 1540 రూపాయలకు, ఇంటర్ నుంచి పీజీ విద్యార్థులకు 1500 నుంచి 2100 రూపాయలకు ప్రజా ప్రభుత్వం పెంచిందని వెల్లడించారు. కాస్మెటిక్ చార్జీలను బాలికలకు 7వ తరగతి వరకు 55 నుంచి 175 రూపాయల వరకు, 11 సంవత్సరాల వయస్సు పై గల బాలికలకు 75 నుంచి 275 రూపాయలకు, బాలురు 7వ తరగతి వరకు 62 నుంచి 150 రూపాయల వరకు, 11 సంవత్సరాల వయస్సు పై గల బాలురు 62 నుంచి 200 రూపాయలకు పెంచినట్లు కలెక్టర్ తెలిపారు. వైద్యులతో సంప్రదించి పిల్లల ఆరోగ్యంగా ఎదిగేందుకు అవసరమైన పోషకాలు అందించేలా కామన్ డైట్ కార్యక్రమం అమలు చేస్తున్నామని అన్నారు. విద్యార్థులకు ప్రపంచ స్థాయిలో సౌకర్యాలు కల్పించేందుకు యంగ్ ఇండియా సమీకృత విద్యాలయాలను ప్రభుత్వం నిర్మిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ వెల్ఫేర్ అధికారి రాజు కుమార్, మెట్ పెల్లి ఆర్డీవో శ్రీనివాస్, తహసిల్దార్లు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### పారమిత హెరిటేజ్ పాఠశాలలో "ఆలయ" పేరిట

# ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

స్థానిక పద్మనగర్ లోని పారమిత హెరిటేజ్ పాఠశాలలో " ఆలయ " అనే పేరుతో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు జరిగాయి. ప్రముఖ విద్యావేత్త, పారమిత, ఎక్స్ ప్లోరికా విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఇ.ప్రసాద్ రావు ముఖ్య అతిథిగా విచ్చేసి జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. సంస్కృతుల సమ్మేళనం అనే అంశం ఆధారంగా జరిగిన "అలయ" అనే ఈ వార్షికోత్సవంలో విద్యార్థులు తమ అద్భుత ప్రదర్శనలతో అలరించారు. కళ్ళు చెదిరే నృత్యాలం, హృదయ స్పందనలను పెంచే పాటలు, ఆలోచనలను రేకెత్తించే నాటకాలు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. ఈ కార్యక్రమంలో భాగంగా భారత దేశం లోని వివిధ రాష్ట్రాల సంస్కృతులు ప్రతిబింబించేలా, ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర గొప్పతనం గురించి ప్రదర్శింపబడిన నృత్యాలు వార్షికోత్సవ అనుభవాన్ని మరింత శోభాయమానం గా మార్చాయి. ఈ విద్యాసంవత్సరంలో స్కాలర్‌షిప్ పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 6 నుండి 9వ తరగతుల విద్యార్థులకు మొదటి బహుమతి ?50,000/- , ద్వితీయ బహుమతి ?35,000/- , తృతీయ బహుమతి ?25,000/- , 4,5 స్థానాలలో నిలిచిన విద్యార్థులకు ఒక్కొక్కరికి ?10,000/- మొత్తం 5,20,000/- రూపాయల నగదు బహుమతులను డాఎఇ.ప్రసాదరావు గారు అందజేశారు. ఈ విద్యాసంవత్సరంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సహ, ఓవరాల్ ఛాంపియన్షిప్, ప్రత్యేక కార్యకలాపాలలో తరగతి ఉపాధ్యాయులను డాఎఇ.ప్రసాదరావు జ్ఞాపికలతో సత్కరించి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ ఈ.ప్రసాద్ రావు మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో నేటి పోటీ ప్రపంచానికి అనుగుణంగా కాలంతో పోటీ పడుతూ ఇంకా



ఉన్నత స్థాయికి ఎదగాలని, విద్యార్థులలో ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు పారమిత స్కాలర్‌షిప్ పరీక్ష ను ప్రతీ సంవత్సరం నిర్వహిస్తామని తెలిపారు. ఈ వార్షికోత్సవ వేడుకల విద్యార్థులకు ఒక అద్భుతమైన అనుభవం మాత్రమే కాదు, వారిలోని సృజనాత్మకతను, నైపుణ్యాలను పెంపొందించేలా చేసాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పారమిత విద్యాసంస్థల డైరెక్టర్లు ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, వినోదరావు, రాకేశ్ ప్రసాద్, ప్రాచీ, వి.యు.ఎం. ప్రసాద్,టి. యస్.వి. రమణ, హన్మంతరావు, ప్రధానోపాధ్యాయులు హెడ్ గోపీకృష్ణ, సమన్వయ కర్తలు నాగరాజు, రాము, రబీంద్ర పాత్రో, భవాని, సరిత, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు మరియు వివిధ పాఠశాలల కరస్పాండెంట్ లు, ప్రముఖ విద్యావేత్తలు, ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.





# రాజన్నను దర్శించుకున్న మితాలి మధుస్మిత

**సూర్య వేములవాడ**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని శనివారం ఐఆర్ఎస్ ప్రిన్సిపల్ చీఫ్ కమిషనర్ ఆఫ్ ఇన్కమ్ టాక్స్ ఆంధ్ర, తెలంగాణ రిజియన్ మితాలి మధుస్మిత దర్శించుకొని, ప్రత్యేక పూజలు చేశారు. స్వామి వారి దర్శనం చేసుకున్న అనంతరం నాగిరెడ్డి మండపంలోవారికి ఆలయ అర్చకులు ఆశీర్వచనం చేశారు. ఆలయ పర్యవేక్షకులు బి తిరుపతిరావు కమిషనర్ కు శేష వస్త్రం అందించి లడ్డు ప్రసాదం ఇచ్చారు.వారి వెంట ప్రోటోకాల్ ఏఈఓ అశోక్ ఉన్నారు.






## ముంపు గ్రామాల ప్రజల శాశ్వత పరిష్కారంకు కృషి

### - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

### - సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

**సూర్య వేములవాడ**

వేములవాడ అర్బన్ మండలం చింతల్ఠాన గ్రామంలో మంజూరి అయిన 7 లక్షల 61 వేల విలువగల 19 ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను స్థానిక నాయకులతో కలిసి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముంపు గ్రామాల ప్రజలకు అండగా ఉంటానని తెలిపారు. ప్రజా ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, అందులో భాగంగా రాజవ్ ఆరోగ్యశ్రీ పది లక్షలకు పెంచడం జరిగిందని ఉన్నారు.. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రాష్ట్రంలో ఇప్పటివరకు 800 కోట్ల పైచీలుకు ఇచ్చినట్లు తెలిపారు.. ఎమ్మెల్యేగా గెలిచిన నాటీ నుండి ఇప్పటివరకు ముఖ్యమంత్రి సహాయనిది, ఎల్ వో సి ల ద్వారా సుమారు 10 కోట్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. అనాడు మీ కష్టాల్లో పాలు పంచుకున్న ముంపు గ్రామాల ప్రజల సమస్యులు పరిష్కారానికి సంకేపల్లి గ్రామంలో రేవంత్ రెడ్డి ను తీసుకురావడం జరిగిందన్నారు. అనాడు మన సమస్యల పరిష్కారానికి పొన్నం ప్రభాకర్, జీవన్ రెడ్డి, వంటి వారు అండగా ఉన్నారని గుర్తు చేశారు.. గత నేల 20 తేదిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వేములవాడ వచిన్న సందర్భంగా ప్రజలకు 4696 ఇందిరమ్మ ఇళ్ల మంజూరు చేశారు.. రానున్న రోజుల్లో పార్టీలకతీతంగా ఏ పార్టీ వారు అని చూడకుండా లబ్ధిదారులకు ఇవ్వడం జరుగుతుందన్నారు.. ముంపు గ్రామాలలో పెండింగ్లో ఉన్న 3600 దరఖాస్తులకు కూడా శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు.. మీలో ఒకడిగా ఉంటూ మీ సమస్యల్లో, అడుగుల్లో అడుగులు వేసిన వాడిగా మీకు అండగా ఉంటానని అన్నారు.. ముంపు గ్రామాల్లో రాబోవు రోజుల్లో పరిశ్రమలు తీసుకువచ్చిందకు చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు..

# రాజన్న ఆలయంలో ఆరట్టు మహోత్సవ పూజలు

**సూర్య వేములవాడ**



వేములవాడ పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో శనివారం ఆరట్టు ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వాములు ఉత్సవమూర్తిని అశ్వ వాహనంపై పట్టణ పురవీధుల గుండా ఊరేగించి, రాజన్న ఆలయ ధర్మగుండంలో చక్రస్నానం నిర్వహించారు. అనంతరం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని అయ్యప్ప స్వామి ఆలయ వ్యవస్థాపకులు అధ్యక్షులు కొండ దేవయ్య కుటుంబ సభ్యులు, అయ్యప్ప స్వాములు దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# ఏదేచ్ఛగా సాగుతున్న అక్రమ మట్టిదందా

## - సెలవు దినాల్లో రెచ్చిపోతున్న మట్టి మాఫియా

**సూర్య ఎండపల్లి**

ఎండపల్లి మండల వ్యాప్తంగా అక్రమ మట్టి మాఫియా సరైన నిఘా లేక అక్రమార్కులు నిత్యం రెచ్చిపోతున్నారు. ప్రభుత్వ సెలవులు సమయం చూసు కొని నిత్యం వందలాది ట్రాక్టర్ల మట్టి తరలిస్తున్నారు. ప్రభుత్వానికి రావలసిన ఆదాయాన్ని గండి గండి కొడుతున్నారు.దస్తగిరిగుట్ట, జొన్నల రాసిగుట్ట,సూరారం , పాత గూడూర్, ప్రాంతాలలో అక్రమ మట్టి రవాణా నిత్యం కృత్యం అయింది ఎలాంటి అనుమతి లేకుండా ఏదేచ్ఛగా తరలిస్తున్న అడిగే వారు లేరు. ఇప్పటికైనా మైనింగ్ రెవెన్యూ అధికారులు స్పందించి అక్రమ మట్టి రవాణా ను అడ్డుకట్ట వేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.



# గత చరిత్రను తుడి చేసే వారు చరిత్రహీనులు అవుతారు

## - బి ఆర్ ఎస్ నేత, అడ్వకేట్ జే డి సుమన్

**సూర్య ఇబ్రహీంపట్నం**



తెలంగాణ రాష్ట్రంలో ఈ నెల 9న ఆవిష్కరించిన విగ్రహన్ని తెలంగాణ తల్లి అనడం రాష్ట్ర ప్రజల మనోభావాలను దెబ్బతీయడమేనని మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ నేత, న్యాయవాది జేడి సుమన్ పేర్కొన్నారు.శనివారం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ గత చరిత్రను తుడిచేయాలనీ చూసే వారు చరిత్ర హీనులుగా మిగిపోతారని అన్నారు. వట్టికోట ఆళ్వార్‌స్వామి,దాశరథి తెలంగాణ తల్లి ప్రతి రూపాన్ని తమ కవితలు, రచనల్లో తెలిపారని గుర్తుచేశారు.దానికి అనుగుణంగా ఉద్యమ నేత కేసీఆర్‌తోపాటు, ఉద్యమకారులు,కవులు, రచయితలు,కళాకారులు అందరి సమన్వయంతో తెలంగాణ తల్లికి రూపకల్పన చేశారని గుర్తు చేశారు.ఇపుడు కాంగ్రెస్ గుర్తుతో ప్రభుత్వం రూపొందించిన ఆ తల్లి తెలంగాణ ప్రజలకు మింగుడుపడదని అన్నారు.సంస్కృతీ, సంప్రదాయాలకు జీవోలు ఉండవని స్పష్టం చేశారు.గత విగ్రహం చూస్తే ఆరాధన భావం కలిగి అందరినీ ఆకర్షించే విధంగా ఒక దేవత మాదిరిగా రూపాంతరం పొందిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రాజకీ యాల కుట్రతో తెలంగాణ తల్లి విగ్రహ రూపు రేఖలు మారుస్తూ తెలంగాణ గీతం కూడా మార్చడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.కేవలం రాజకీ య దురుద్దేశంతోనే విగ్రహం మార్పు జరిగిందని కెసిఆర్ పై ఉన్న కోపంతో కక్షపూ రితంగా తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చి మళ్లీ కొత్తగా తయారు చేయడం పట్ల ప్రజల్లో వ్యతిరేక భావన నెలకొన్నదని అన్నారు. ఉద్యమ కాలంలో ప్రజల గుండెల్లో ఉన్న వాటిని ఎవరు చేరిపేయా లేరని హెచ్చరించారు.ఈ రాష్ట్రంలో ప్రజా సంక్షేమం కుంటుపడిపోతుందని ఇప్పటివరకు ప్రజా సమస్యలు గాలికి వదిలి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని మండిపడ్డారు.ఈ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన నాటి నుంచి ఇప్పటివరకు గతంలో ఉన్న సంక్షేమ పథకాల పేర్లు మార్పు చేయడం సొల్లు కబుర్లు చెప్పడానికి కాలం సరిపోతుందని ఇప్పటివరకు ఎలాంటి అభివృద్ధి చేయలేదని తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్పు చేయవలసిన అవసరం ఏమొచ్చిందని ఆయన ప్రశ్నించారు.ఈ రాష్ట్రం అప్పుల రాష్ట్రంగా ఉందని చెప్పిన ముఖ్య మంత్రి ఎందుకు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ అనవసరమైన పనులు చేస్తున్నాడని ప్రశ్నిం చారు.ఇప్పటికైనా ముఖ్యమంత్రి గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆరు మోసాలు, 420 అబద్దాలను వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఇప్పటికి ఏ ఒక్క హామీని కూడా పూర్తి స్థాయిలో అమలు చేయకుండా ఈ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని విస్మరించిందని తుపాకీ రాముడు చెప్పే మాయ మాటలు ముఖ్యమంత్రి మానుకోవాలని ఆయన సూచించారు. ఇప్పటికైనా ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చాలని లేనియెడల ప్రజాగ్రహానికి గురికాక తప్పదని, ఇలానే పాలనను కొనసాగించి కాలక్షేపం చేయాలని చూస్తే మీరు చేసే వికృత చేష్టలకు బి ఆర్ ఎస్ పార్టీ అడుగడుగునా అడ్డు కట్టలు వేసి ప్రశ్నిస్తునే ఉంటుందని హెచ్చరించారు.

## జిల్లా స్థాయి క్రాస్ కంట్రీ పోటీలు ప్రారంభం

**సూర్య ఇబ్రహీంపట్నం**



జగిత్యాల్ జిల్లా స్థాయి క్రాస్ కంట్రీ పోటీలను ఘనంగా తిమ్మాపూరు గ్రామంలో 10 వ తెలంగాణ రాష్ట్ర స్థాయి పోటీల ఎంపిక కొరకు జిల్లాస్థాయి పోటీలనుజిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఏలేటి ముత్తయ్య రెడ్డి జెండా ఊపిప్రారంభించినారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ఏలేటి ముత్తయ్య రెడ్డి మాట్లాడుతూ మారుమూల గ్రామంలో ఈ క్రాస్ కంట్రీ పోటీలను నిర్వహించడం వలన జిల్లాలో విద్యార్థిని విద్యార్థులకు అవగాహనతో పాటు ప్రజలకు ఆలోచన విధానం క్రీడల్లో మా విద్యార్థులను పంపించాలనే సంకల్పం ఏర్పడుతుందని దీనివలన విద్యార్థులు క్రీడల పట్ల దృష్టి సారిస్తారని తల్లిదండ్రులు ప్రోత్సాహంతో క్రీడల్లో ముందుంటారని గ్రామీణ ప్రాంత విద్యార్థులను దృష్టి మళ్లించడానికి క్రీడలు దోహదపడతాయని అన్నారు స్వర్గీయ వెల్మల రాజారెడ్డి స్మారక అర్థం విద్యార్థులు గెలుపొందిన క్రీడాకారులకు బహుమతి ప్రశంస పత్రాలు అందించడం జరిగింది. మాజీ ఎంపీపీ నేరెళ్ల దేవేందర్ మాట్లాడుతూ తల్లిదండ్రులు ప్రతి ఒక్కరూ తమ తమ పిల్లల్ని క్రీడలు పట్ల అవగాహన కల్పించి విద్యార్థులను క్రీడారంగంలో మళ్ళించాలని కోరారు గ్రామంలో వెల్మలరాజారెడ్డి జ్ఞాపకార్థం నిర్వహించడం అభినందనీయమని అన్నారు మాజీ వైస్ ఎంపీపీ నోముల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మా గ్రామంలో ఇంత పెద్ద ఎత్తున ఘనంగా జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందని మొదటిసారి మా గ్రామంలో నిర్వహించడంతో మా గ్రామంలోని యువకులు పిల్లలకు అవగాహన తోపాటు ఆలోచన కలిగిందని కొద్దిసేపు మా గ్రామస్తులు గ్రామంలో ఏం జరుగుతుందో తెలియక ప్రజలను అడిగి తెలుసుకున్నారు మన గ్రామంలో జిల్లాస్థాయి పోటీల అని ఆశ్చర్యపోయినారు నిజంగా మా గ్రామ అదృష్టము ఈ పోటీలు నిర్వహించడం వలన గ్రాములు పండుగ వాతావరణం ఏర్పడ్డదని అన్నారు.ఈ కార్యక్రమంలో క్రీడా ఉపాధ్యాయులు అశోక్, జ్ఞానేశ్వర్, కొమురయ్య, ఉపాధ్యక్షులు రాందాస్,కార్తీక్, డాకూరి రవి, రాజ్ కుమార్, గ్రామస్తులు రాజన్న, రాజేష్, శ్రీనివాస్, నోముల రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## ధర్మారం ఆదర్శ పాఠశాల విద్యార్థి రాష్ట్ర స్థాయి సైన్స్ ఇన్స్పైర్ అవార్డు కి ఎంపిక

**సూర్య ధర్మారం**



ధర్మారం ఆదర్శ పాఠశాలలో 8వ తరగతి చదుతున్న విద్యార్థి పి.జయసింహ ఇన్స్పైర్ అవార్డు మానక్ రాష్ట్ర స్థాయికి ఎంపిక అయ్యాడని ప్రిన్సిపాల్ రాజకుమార్ తెలిపారు.ఈ నెల 11వ తేది నుండి 13వ తేది వరకు విద్యాశాఖ ఆధ్వర్యంలో బాల వైజ్ఞానిక ప్రదర్శిని 2024-25 ఇన్స్పైర్ అవార్డు మానక్ పెద్దపల్లి జిల్లా స్థాయి సైన్సు ఫెయిర్, సైన్సు ఎక్సిబిట్ ప్రదర్శనలు రామగుండంలో నిర్వహించారు.అందులో భాగంగా ధర్మారం ఆదర్శ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థి పి.జయసింహ అడ్వాన్సుడ్



ఫిల్లింగ్, క్యారింగ్ టూల్ పరికరాన్ని రైతులు వడ్లు, మొదలగు ధాన్యాలను సంచులలో తక్కువ సమయంలో తక్కువ శ్రమతో నింపడం కొరకు, నింపిన తర్వాత సుమారు 40 లేదా 50 కిలోల బస్తాలను ఒక స్థలం నుంచి మరోక స్థలంకు సులభంగా తీసుకు వెళ్ళడానికి ఉపయోగపడే ఫిల్లింగ్, కారియింగ్ మిషన్ ను తయారు చేసి పని తీరును వివరించటం జరిగింది. మిషన్ ద్వారా ఇద్దరు, ముగ్గురు చేయాల్సిన పనిని ఒక్కరు చేస్తూ, సమయం, శ్రమ, తక్కువగా ఖర్చు అయి వ్యవసాయ పనుల లో విశేషంగా ఉపయోగ పడుతుందనీ వివరించటం జరిగింది.ఈ ఫిల్లింగ్ అండ్ క్యారింగ్ మిషన్ పెద్దపల్లి జిల్లా స్థాయి సైన్సు ఫెయిర్‌లో జిల్లా కలెక్టర్ శ్రీ హర్షతో పాటు అందరినీ ఆకట్టుకొని రాష్ట్ర స్థాయికి ఎంపిక కావటం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయికి ఎంపిక అయిన విద్యార్థి జయసింహను ధర్మారం ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ రాజ్ కుమార్, పాంశాల ఉపాధ్యాయులు అభినందించారు.

## దంపతులపై దాడి చేసిన దొంగలు

**- 10 తులాల బంగారు నగలు, 10 తులాల వెండి, రూ 10,000 చోరీ**

**సూర్య బీర్పూర్**



బీర్పూర్ మండల కేంద్రానికి చెందిన కాసం ఈశ్వరయ్య అనే వ్యాపారి ఇంట్లో శనివారం తెల్లవారుజామున నలుగురు గుర్తుతెలియని వ్యక్తులు ముఖానికి మాస్కులు, మంకీ క్యాపులు ధరించి ఈశ్వరయ్య దంపతులపై ఇనుప రాడ్డుతో దాడి చేసి అతని భార్య ఒంటిపై ఉన్న మొత్తం 10 తులాల బంగారు నగలను, 10 తులాల వెండి, రూ 10,000 వరకు నగదు ఎత్తుకెళ్లారు. సంఘటనా స్థలాన్ని డిఎస్పీ రఘు చందర్ పరిశీలించారు. డాగ్ స్క్వాడ్, క్లూస్ టీంతో ఆదారాలు సేకరించారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు బీర్పూర్ ఎస్సై కుమార స్వామి తెలిపారు. కాగా బాధితుడు ఈశ్వర య్య జగిత్యాలలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. అయితే దొంగలు తుపా కులతో ఈశ్వరయ్య ఇంట్లో ప్రవేశించి వాటితోనే చితక బాది దొంగతనానికి పాల్పడ్డట్టు స్థానికంగా ప్రచారం జరుగుతుంది.

## కొత్త మెనూను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్

**సూర్య మల్యాల**



మల్యాల మండలంలోని తాటిపల్లి గురుకుల బాలికల పాఠశాలలో కొత్త డైట్ మెనూ ను శనివారం జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ప్రారంభించారు అనంతరం పాఠశాలలోని వాషింగ్ ప్రదేశాన్ని పరిశీలించారు. తదితర అంశాల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ పెరిగిన డైట్ చార్జీలు 8 సంవత్సరాల తర్వాత కాస్మొటిక్ చార్జీలు 16 సంవత్సరాల తర్వాత పెరిగినట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా Dswo రాజ్ కుమార్, తాహసిల్దార్ మునీందర్, ప్రిన్సిపల్ మానస, డిప్యూటీ తాహసిల్దార్ నీతూ, ఆర్ ఐ తిరుపతి పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాల సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**- 10 వేల ఆర్థిక సహాయం**

**సూర్య మల్యాల**



మల్యాల మండలం మ్యాడంపల్లి గ్రామానికి చెందిన గాతం తిరుపతి గురువారం రాత్రి విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో మృతి చెందగా మృతుడి కుటుంబ సభ్యులను శనివారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పరామర్శించి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అనంతరం వారికి 10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దారం ఆదిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు ముత్యం శంకర్ గౌడ్, నేరెళ్ల సతీష్ రెడ్డి, శనిగారపు తిరుపతి, దిండు ప్రవీణ్ కుమార్, మ్యాక లక్ష్మణ్, వంశీందర్, వెంకటేష్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## పలువురి కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్సీ

**సూర్య, రాయికల్**



మండలంలోని వస్తాపూర్ గ్రామంలో కాంగ్రెస్ నాయకులు రొండి గంగారం తల్లి రోండి రాజవ్వ మృతి చెందగా వారి కుటుంబాన్ని, అలాగే గై లక్ష్మి మృతి చెందగా వారి కుటుంబాన్ని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపిరాజ రెడ్డి, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గుర్రం మహేందర్ గౌడ్, నాయకులు కొయ్యడి మహిపాల్ రెడ్డి,జక్కుల సాగర్,జలపతి,బొమ్మెన తిరుపతి,భూక్యా నవీన్, సుధాకర్ రెడ్డి,బొడ్డు గంగాధర్,లక్ష్మణ్,చెలిమెల ముకుందం పాల్గొన్నారు.

## చిత్రవేణి గూడెం వసతి గృహంలో కామన్ డైట్ మెనూ ప్రారంభించిన ఎంపిడివో

**సూర్య బీర్పూర్**



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలోని చిత్రవేణి గూడెంలో గల గిరిజన సంక్షేమ బాలుర వసతి గృహంలో శనివారం కామన్ డైట్ మెనూ కార్యక్రమాన్ని ఎంపిడివో లచ్చాలు ప్రారంభించారు. గురుకుల పాఠశాలలో పారిశుద్ధ్యం అమలు తీరు, బాత్ రూమ్‌లు, మరుగుదొడ్లు, భోజన శాల, కిచెన్, స్టోర్ రూంలను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. అనంతరం విద్యార్థినులు, వారి తల్లిదండ్రులతో కలిసి భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమ అధికారి శ్రీనివాస్ విద్యార్థినుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నూతన పేరెంట్స్ కార్యవర్గం ఏర్పాటు

**సూర్య-కోరుట్ల**



గురుకుల సోషల్ వెల్ఫేర్ (కల్లూరు రోడ్డు) కోరుట్లలో నూతన పేరెంట్స్ కార్యవర్గం కమిటీ శనివారంఏర్పాటు చేశారు.ఈ కమిటీలో అధ్యక్షులుగా బింగి శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా బైరీ స్వప్నకార్, జనరల్ సెక్రటరీగా మారంపెల్లి రవికుమార్, సెక్రటరీగా వాని, శంకర్, రవి, సలహాదారులుగా కోన అశోక్, కీర్తి, సంజీవ్, రాజేష్‌లు ఎన్నికైనారు. గురుకుల ప్రిన్సిపల్ బండి బాబుకు వారు తీర్మాన పత్రాన్ని అందజేశారు. ఈ కమిటీలో పలువురు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యా రంగానికి ప్రాధాన్యతనిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**- వి. ప్రణవ్ బాబు**

**సూర్య, హుజురాబాద్**



విద్యా రంగానికి ప్రాధాన్యతనిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేస్తుందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు అన్నారు. శనివారం హుజురాబాద్ పట్టణ శివారులోని కేసీ క్యాంపులో మహాత్మ జ్యోతిరావు పూలే, మైనార్టీ గురుకుల పాఠశాలలో కాస్మోటిక్ చార్జీల పెంపు, కామన్ డైట్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలను పరిష్కరించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు సిద్ధంగా ఉంటుందని, విద్యార్థుల సమస్యలను నేరుగా మా వద్దకు తీసుకురావాలని కోరారు. విద్యారంగ అభివృద్ధి విషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని, ప్రభుత్వం వచ్చిన వెంటనే వైద్య, విద్య రంగానికి అధిక నిధులు కేటాయించామని అన్నారు. విద్యార్థుల భోజన సదుపాయం విషయంలో గత ప్రభుత్వానికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి చాలా తేడా ఉందని, డైట్, కాస్మోటిక్ చార్జీల పెంపు చారిత్రాత్మక ఘట్టమని తెలిపారు. వసతి గృహాల్లో ఉంటూ చదువుకునే విద్యార్థులు బాగా చదివి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఉన్నత చదువులు చదివి వివిధ రంగాల్లో అత్యున్నత స్థానాల్లో ఉన్న వారిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. గత ప్రభుత్వం విద్యార్థుల కాస్మోటిక్, డైట్ చార్జీలను 15 సంవత్సరాలుగా పెంచలేదని, గతంలో ఎన్నడూ లేని విధంగా గురుకులాల అభివృద్ధితో పాటు పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం పాటు పడుతుందని పేర్కొన్నారు. అనంతరం వసతి గృహాల్లోని వంట గది, డైనింగ్ హాల్, తరగతి గదులను ఆయన పరిశీలించారు. విద్యార్థులు మొదట విషయ పరిజ్ఞానాన్ని అలవర్చుకోవాలని, తద్వారా భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదుగుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**- ప్రభుత్వం మీద బురద చల్లే ప్రయత్నం మానుకోవాలి**

విద్యార్థుల భోజన విషయంలో తమ ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని ప్రణవ్ అన్నారు. భోజన విషయంలో ఏదైనా సందిగ్ధం ఉంటే నేరుగా పిల్లలతో కలిసి భోజనం చేసి మాట్లాడాలని సూచించారు. తప్పుడు ప్రచారాలు మానుకోవాలని మరొక్కసారి హెచ్చరించారు. పిల్లల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం తల్లిలాగా చూస్తుందని అన్నారు.

## భారతీయ మజ్దూర్ సంఘ్ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

**- అధ్యక్షులుగా పసుల శ్రవణ్, కార్యదర్శిగా తొర్తి శ్రీనివాస్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**





భారత్ మజ్దూర్ సంఘ్ కరీంనగర్ జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. శనివారం రోజున బిఎమ్ఎస్ కరీంనగర్ జిల్లా కార్యాలయంలో ముఖ్య నాయకుల, కార్యకర్తల సమావేశం జరిగింది. ఇట్టి సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన బిఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు కలాల్ శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లా లో అసంఘటిత రంగ కార్మికుల సంఖ్య అధికంగా ఉంటుందని, ప్రతి కార్మికునికి బిఎంఎస్ నాయకులు అండగా ఉండి వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలన్నారు. అనంతరం ప్రస్తుత జిల్లా కార్యవర్గం ను రద్దు చేస్తూ, నూతన కార్యవర్గంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులు పసుల శ్రవణ్, ఉపాధ్యక్షులుగా నోముల ప్రసాద్, గోవిందుల సతీష్, నక్క అరుణ్ కుమార్, ఎం రమణయ్య, జిల్లా కార్యదర్శిగా తొర్తి శ్రీనివాస్, సహాయ కార్యదర్శులుగా రామాంజనేయులు దేవరనేని మహేందర్ రావు, తాటికొండ తిరుపతి,కర్ణకంటి సత్యం, కోశాధికారి పోతరవేణ కుమార్ యాదవ్,కార్యాలయ కార్యదర్శి మాడిశెట్టి సునీల్ సభ్యులుగా టి శివ రామ కృష్ణ, తిరుపతి రెడ్డి, శ్రీనివాస్‌లతో నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో బిఎంఎస్ జాతీయ కార్యవర్గ సభ్యుడు సుధీర్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పప్పుల సురేష్, బీడీ మజ్దూర్ మహా సంఘ్ రాష్ట్ర కార్యదర్శి సిపివేరు కిష్టయ్య, బీడీ మజ్దూర్ మహా సంఘ్ జిల్లా కార్యదర్శి రేణికుంట శంకర్, కంది కొండాల్ రెడ్డి, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపల్లిలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**సూర్య, కొత్తపల్లి**



కొత్త పల్లి మున్సిపాలిటీ పరిధిలోని పదవ వార్డులో ఎస్ డీ ఎఫ్ నిధుల ద్వారా మంజూరైన అభివృద్ధి పనులను కరీంనగర్ కాంగ్రెస్ అసెంబ్లీ ఇంచార్జ్ కురుమల్ల శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు, స్థానిక కౌన్సిలర్ రాంబాబు, స్థానిక కాంగ్రెస్, బిఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు.

## 16 నుండి ధనుర్మాస వ్రత అధ్యయనోత్సవాలు

**సూర్య, హుజురాబాద్**



వైష్ణవులు అత్యంత పవిత్రంగా భక్తిశ్రద్ధలతో జరుపుకునే ధనుర్మాస వ్రత అధ్యయనోత్సవాలు ఈనెల 16 నుండి జనవరి 14 వరకు జరుగునని వేద పండితులు నందకుమార ఆచార్యులు తెలిపారు. ఈనెల 16న సోమవారం తెల్లవారుజాము నుండి మార్గళి కార్యక్రమాలు ప్రారంభమవుతాయని అన్నారు. ఆండాలు తన పుట్టినిల్లు అయిన పాల సముద్రాన్ని మెట్టినిల్లు అయినా వైకుంఠాన్ని వదిలి భూలోకంలోని ప్రజల కోసం, ప్రజల కోరికలను తీర్చే అనుగ్రహించడం కోసం భూలోకంలో అవతరించి నెల రోజుల పాటు స్వామివారిని వివిధ రూపాల్లో ప్రార్థించడం ధనుర్మాసంలో భాగంగా జరుపుకుంటామని ప్రతీతి. వైష్ణవులు ధనుర్మాసంలో తెల్లవారుజామునే స్వామివారికి అమ్మవారు చదివే తిరుప్పావై లోని పాశురంలను చదువుతూ ప్రార్థిస్తారని తెలిపారు. జనవరి 10న ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వార దర్శనం ఉంటుందని, జనవరి 14న గోదా రంగనాథ స్వామి కళ్యాణం నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. వైష్ణవ సాంప్రదాయం పాటించే వారంతా భక్తిశ్రద్ధలతో ధనుర్మాస అధ్యయనోత్సవాలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఆయన కోరారు.

## అభాగ్యులకు అండగా ఉంటా

**- ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి**

**సూర్య, హుజురాబాద్**



వివిధ ఆరోగ్య సమస్యలపై శస్త్ర చికిత్సలు జరుపుకున్న వారికి ప్రభుత్వం నుండి సహాయం అందిస్తూ అభాగ్యులకు అండగా ఉంటారని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన హుజురాబాద్ పట్టణంలోని ఆయన ఇంటిలో పలువురికి సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రజలు ఎలాంటి సమస్య వచ్చిన తనకు తెలియజేయాలని అన్నారు. అందరికి అందుబాటులో ఉండి అండగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## పెరిగిన డైట్ ఛార్జీలతో విద్యార్థులకు నాణ్యమైన భోజనం

**సూర్య, కోనరావుపేట**



పెంచిన మెస్ ఛార్జీలతో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిచాలని ఇరిగేషన్ ఈఈ అమరేందర్ రెడ్డి అన్నారు. శనివారం రాష్ట్ర ప్రభుతం మెస్ చార్జీలు పెంచడంతో కోనరావుపేట మండలంలోని ధర్మారంలో గల ప్రభుత్వ బాలుర సంక్షేమ హాస్టల్ లో కామన్ డైట్ మెనూ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ సంక్షేమ హాస్టల్, గురుకులాల్లోని విద్యార్థుల కు డైట్ ఛార్జీలతో పాటు కాస్మొటిక్స్ చార్జీలను ప్రభుత్వం పెంచిదన్నారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ శ్రీనివాస్, ఏఈ సాగర్, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారంటీల గురించి అడిగితే కేసులా..?

**- ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**

**సూర్య, వీణవంక**



ఆరు గ్యారెంటీల అమలుపై ప్రశ్నించిన ప్రతిసారి కేసులు పెడుతున్నారని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి విమర్శించారు. హుజురాబాద్ నియోజకవర్గంలో అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి శనివారం సుమారు రూ. 50 లక్షల విలువైన సిఎంఆర్ఎఫ్ చెక్కులను హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అందజేశారు. వీణవంకలోని తన నివాసంలో జరిగిన సమావేశం లో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలపై అరెస్టులు జరుగుతున్నాయని తెలిపారు. ప్రజల కోసం ఎప్పుడూ అందుబాటులో ఉంటానని, ఎవరికైనా ఆరోగ్య సమస్యలు ఉంటే నేరుగా తనను సంప్రదించాలని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు విజయ భాస్కర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి మాడ వనమాల సాధవ రెడ్డి, మాజీ సర్పంచ్ నీల కుమారస్వామి, డైరెక్టర్లు కామిడి కావ్య శ్రీనివాస్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, మాజీ సర్పంచులు పోతుల నర్సయ్య, కోమల్ రెడ్డి, జ్యోతి రమేష్, స్వామి, బండారి ముత్తయ్య, స్వామి, మాజీ ఉప సర్పంచ్ భాను చందర్, ఓట్ల దేవయ్య, నాయకులు తిరుపతి గౌడ్, సమ్మిరెడ్డి, యాసిన్, చరణ్, మధుసూదన్ రెడ్డి, నీల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## యువ ఫౌండేషన్ అభ్యర్థులకు రూరల్ ఎస్ఐ మారుతి అభినందన

**సూర్య, వేములవాడ**




వేములవాడ రూరల్ మండలం జయవరం గ్రామానికి చెందిన అరవింద్, కోనరావుపేట మండలం మరిమడ్ల గ్రామానికి చెందిన రాకేష్‌లు యువ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ పొంది ఇటీవల జరిగిన స్టాఫ్ సెలక్షన్ కమిషన్ పరీక్షలో జనరల్ డ్యూటీ విభాగంలో ఉద్యోగాలు సాధించినట్లు ఫౌండేషన్ వ్యవస్థాపకుడు కానిస్టేబుల్ గొడిశెల రాజశేఖర్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ గత ఆరు నెలలుగా యువకులు సమయం వృధా చేయకుండా, చెడు వ్యాసనాలకు అలవాటు పడకుండా ఉన్నత లక్ష్యం పెట్టుకొని దాని కోసం ప్రయత్నం చేసి విజయం సాధించాలని కోరారు. ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులు మాట్లాడుతూ దేశం కోసం తమ వంతు బాధ్యతని నిర్వహిస్తామని, అన్ని విధాలుగా సహకారం అందించిన కానిస్టేబుల్ రాజశేఖర్ సార్‌కి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కానిస్టేబుల్ రాజశేఖర్‌ని, ఉద్యోగం సాధించిన యువకులను వేములవాడ రూరల్ ఎస్ఐ మారుతీ అభినందించారు.

## డైట్ మెనూ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఏఎంసీ చైర్మన్ వేల్ముల స్వరూప తిరుపతిరెడ్డి

**సూర్య, తంగళ్ళపల్లి**



బద్దనపల్లి సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల కళాశాల పాఠశాలలో ఒకే విధమైన బోజన పథకం కార్యక్రమాన్ని ప్రారంభించిన ఏఎంసీ చైర్మన్ వేల్ముల స్వరూప తిరుపతి రెడ్డి. ఈ సందర్భంగా చైర్మన్ స్వరూప తిరుపతిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ హాస్టల్లో ఉన్న విద్యార్థులందరికీ ఒకే రకమైన భోజనం అందించాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఏఎంసీ డైరెక్టర్లు శ్రీనివాస్ రెడ్డి, రాములు,మండల కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్ టోనీ,మునిగలరాజు,కళాశాల ప్రిన్సిపాల్ పద్మ, ఉపాధ్యాయులు, శ్రీకాంత్,అభి,భరత్,గణేష్,శ్రీనివాస్,శ్యామ్,శ్రీను,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వెలమ సంక్షేమ మండలి ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేత

**సూర్య, తంగళ్ళపల్లి**



నాయినూరి పల్లె గ్రామానికి చెందిన నాయిని పాపారావు గత కొన్ని రోజుల కింద మరణించగా,అతని భార్య నాయిని జనవ్వ కడుపేదరికంలో ఒంటరిగా జీవిస్తున్నారని తెలిసి, రాజన్న సిరిసిల్ల వెలమ సంక్షేమ మండలి ఆధ్వర్యంలో 50 వేల రూపాయల చెక్కును,చందాల ద్వారా వసూలు చేసిన లక్ష రూపాయల నగదును వెలమ సంక్షేమ మండలి అధ్యక్షుడు చిక్కాల రామారావు నాయిని జనవ్వకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా వెలమ సంక్షేమ మండలి కార్యవర్గ సభ్యులు,గ్రామ వెలమ సోదరులు పాల్గొన్నారు.

సూర్య



# వసతి గృహాల్లో నాణ్యమైన పౌష్టికాహారం.

## మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్.

**సూర్య కాల్వ శ్రీరాంపూర్ 02.**

సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో చదివే విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం కామన్ డైట్ కార్యక్రమాన్ని ప్రారంభించిందని కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ కాంగ్రెస్ నాయకులు గోపగోని సారయ్య గౌడ్ అన్నారు.కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని ఎస్సీ, ఎస్టీ బాలుర వసతి గృహంలో డైట్ కార్యక్రమాన్ని తాహసిల్దార్ ఎండి వకీల్ కలిసి మాజి ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ ప్రారంభించారు. అదేవిధంగా మండల కేంద్రంలోని ఎస్సీ ఎస్టీ బాలుర వసతిగృహం, కస్తూర్బా బాలికల హాస్టల్, మల్యాల గ్రామ పరిధిలో గల మోడల్ స్కూల్ బాలికల హాస్టల్ ను స్థానిక తాహసిల్దార్ ఎండి వకీల్ తో కలిసి



పరిశీలించారు. రాష్ట్రంలోని ప్రభుత్వ హాస్టల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డైట్ చార్జీలు పెంచిన సందర్భంగా పరిశీలిస్తున్నామన్నారు. కస్తూర్బా పాఠశాలలో తాగునీటి సమస్య విషయంపై ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి బోర్వెల్ వేయించి సమస్య పరిష్కారం చేయనున్నట్లు తెలిపారు. పై మూడు హాస్టల్లో సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా వసతి గృహాన్ని సందర్శించి విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువుకునే విద్యార్థులకు నాణ్యమైన పౌష్టిక కరమైన భోజనం అందించాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం డైట్ చార్జీలు, కాస్మోటిక్ ను పెంచిందన్నారు. సాంఘిక సంక్షేమ హాస్టల్ లో చదువుకున్న విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులకు భోజనంతోపాటు, పాఠ్యపుస్తకాలు, దుస్తులు, దుప్పట్లు ,స్వెటర్స్ ,షూలు అందిస్తుందన్నారు. విద్యార్థులు ప్రభుత్వ హాస్టలను సద్వినియోగం



చేసుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ ఎండి వకీల్, మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, మాజీ జెడ్పిటిసి లంక సదయ్య, వైస్ చైర్మన్ రాజమల్లు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు గాజనవేన సదయ్య, డిప్యూటీ తాహసిల్దార్ గర్రెపల్లి శంకర్, హాస్టల్ వార్డెన్ సత్యనారాయణ, కస్తూర్బా పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీదేవి, మాజీ సర్పంచ్ మాదాసి సతీష్, డైరెక్టర్ ఎనగంటి రవి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శివరామకృష్ణ, నాయకులు ఉప్పుల శ్రావణ్ కుమార్, మేడి అశోక్ గౌడ్, సునీల్ రావు, తాండ్ర సురేష్, తాండ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# ఆర్జీ-2 లో ఉల్లాసంగా...ఉత్సాహంగా మహిళలకు ఆటల పోటీలు

**సూర్య, సెంటినరీ కాలనీ**

ఆర్జి-2 ఏరియాలో సింగరేణి దినోత్సవ వేడుకల్లో భాగంగా శనివారం 8వ కాలనీ కమ్యూనిటీ హాల్ నందు మహిళలకు, పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటిలలో రన్నింగ్, బాల్ తో, బాంబ్ ఇన్ సిటి, మ్యూజికల్ చైర్, తదితర ఆటలను ఆడించారు. ఈ పోటిలలో 8 ఇంక్లైన్ కాలనీ, పోతన కాలనీ మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ పోటిలలో గెలుపొందిన వారికి ఈ నెల 23 వ తేదిన సింగరేణి దినోత్సవం రోజున డా.. ఎపిజె అబ్దుల్ కలాం స్టేడియం నందు జరిగే ప్రధాన వేడుకలలో ఏరియా జనరల్ మేనేజర్ బి.వెంకటయ్య చేతుల మీదుగా బహుమతులను అందించడం జరుగుతుంది. ఈ కార్యక్రమములో స్పోర్ట్స్ సూపర్వైజర్ నరేందర్ రెడ్డి, కమ్యూనికేషన్ సెల్ %డ% సేవా కొ ఆర్డినేటర్ బి.దేవ రెడ్డి, 8 ఇంక్లైన్ కాలనీ,పోతన కాలనీ మహిళలు తదితరులు పాల్గొన్నారు. సింగరేణి దినోత్సవ వేడుకల్లో భాగంగా ఆర్జి-2 జీఎం ఆఫీస్ నందు ఆర్జి-2 ఏరియాలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులకు ఆటల పోటీలు నిర్వహించారు. ఈ పోటిలలో బాల్ తో, బాంబ్ ఇన్ సిటి, బాల్ క్యాచింగ్, క్రాస్ ద లైన్ తదితర ఆటలను ఆడించారు. ఈ పోటిలలో మహిళా ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ పోటిలలో గెలుపొందిన వారికి 23 వ తేదిన సింగరేణి దినోత్సవం రోజున డా. ఎపిజె అబ్దుల్ కలాం స్టేడియం నందు జరిగే ప్రధాన వేడుకలలో ఏరియా జనరల్ మేనేజర్ బి.వెంకటయ్య చేతుల మీదుగా బహుమతులను అందించడం జరుగుతుంది. ఈ కార్యక్రమములో స్పోర్ట్స్ సూపర్వైజర్ నరేందర్ రెడ్డి, ఆర్జి-2 ఏరియాలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

# మంగేళ వసతి గృహంలో కామన్ డైట్ మెనూ ప్రారంభించిన తహసీల్దార్

**సూర్య బీర్పూర్**

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలోని మంగేళలో గల గిరిజన సంక్షేమ బాలికల వసతి గృహంలో శనివారం కామన్ డైట్ మెనూ కార్యక్రమాన్ని ప్రత్యేకాధికారి, తహసీల్దార్ ముంతాజిబుద్దీన్ ప్రారంభించారు. గురుకుల పాఠశాలలో పారిశుద్ధ్యం అమలు తీరు, బాత్ రూమ్ లు, మరుగుదొడ్లు, భోజన శాల, కిచెన్, స్టోర్ రూం లను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను ఆకట్టుకు న్నాయి. అనంతరం విద్యార్థినులు, వారి తల్లిదండ్రులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమ అధికారిణి మాలతి, గ్రామ కార్యదర్శి, విద్యార్థినుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.




# సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మెకు ఉపాధ్యాయ సంఘాలు, బిజెపి మద్దతు

**సూర్య-పెద్దపల్లి రూరల్**

తెలంగాణ రాష్ట్ర సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని గత5 రోజుల నుండి రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేస్తున్నారు. పెద్దపెల్లి శిబిరాన్ని యాదగిరి శేఖర్రావు ట్రాస్మా రాష్ట్ర ముఖ్య సలహాదారులు సిహెచ్ రాజ్ కుమార్, బీజేపీ జిల్లా అధ్యక్షులు సునీల్ రెడ్డి, డీటీఫ్ రాష్ట్ర కౌన్సిలర్ మల్లేశ్వరరావు, డీటీఫ్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ పోచయ్య, టీపీటీఫ్ అధ్యక్షులు సిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు దక్షిణ గౌడ్ లింగం శీనివాస్.రంజిత్ కుమార్ గోల్కొండ శ్రీధర్ ,శ్రీనివాస్. లక్ష్మణ్ కుమార్ పూర్తి మద్దతు ప ప్రకటించారు. కార్యక్రమంలో జేఏసీ అధ్యక్షులు తిప్పని తిరుపతి, కేజీబీవీ రాష్ట్ర నాయకురాలు పుల్లూరి సంధ్యా రాణి, రాజకుమార్ మల్లయ్య, ఉద్యోగులు సిఆర్పి మిస్ సిసిఓ మెసెంజర్ ఐఇఆర్పి పిటిఐ, స్పెషల్ ఆఫీసర్ సిఆర్టి పిజి సిఆర్టి పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్లు ఏఎన్ఎం పిఈటి అకౌంటెంట్ నాన్ టీచింగ్ సిబ్బంది అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

# క్రెడిట్ కార్డులతో 36 లక్షలు డ్రా చేసి యువకుని పరార్

## - యువకుని ఇంటి ఎదుట బాధితుల ఆందోళన

**సూర్య జగిత్యాల**

అతనే క్రెడిట్ కార్డులు ఇప్పించి, అవసరం ఉందని కార్డు తీసుకొని డబ్బు స్వైప్ చేసుకుంటాడు. ఇలా ఒక్కరు కాదు ఇద్దరు కాదు 18 మంది వద్ద దాదాపు 36 లక్షలు కాజేసి పరారయ్యాడు ఓ యువకుడు. జగిత్యాల జిల్లా కేంద్రంలో ఈ ఘటన చోటు చేసుకోగా బాధితులంతా పోలీసులను ఆశ్రయించారు. జగిత్యాల పట్టణంలోని జాంబాగుకు చెందిన ఆదిత్య అనే యువకుడు జగిత్యాల పట్టణంలో బిగ్ సి అనే మొబైల్ షాప్ లో పనిచేస్తు న్నాడు. అతనితో పని చేస్తున్న వారి వద్ద నుంచి ఒకరికి తెలియకుండా ఒకరి వద్ద క్రెడిట్ కార్డులు తీసుకొని డబ్బులు స్వైప్ చేసుకున్నాడు. తోటివాడు ఇంట్లో అమ్మ నాన్నకు బాగా లేదంటే ఇచ్చామని, ఐదు నెలలుగా కనిపించడం లేదని బాధితులంతా ఆవేదన వ్యక్తం చేశారు. బాధితులు ఆదిత్య ఇంటి వద్ద శనివారం ఆందోళన చేశారు. అనంతరం జగిత్యాల పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# విద్యార్థులకు క్రీడలతోనే ఆరోగ్యం

**సూర్య, వీణవంక**

విద్యార్థులు విద్యతో పాటు క్రీడల వలన ఆరోగ్యంగా ఉంటారని హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జీ అన్నారు. శనివారం వీణవంక మండలంలోని చల్లూరు గ్రామం లోని అల్ఫ్రెడ్ నోబెల్ ఇంగ్లీష్ మీడి యం హైస్కూల్ ఆధ్వర్యంలో ట్రినిటీ ఇంటర్ స్కూల్ ఆటల పోటీ లు ఏర్పాటు చేయగా దీనికి ముఖ్య అతిథిగా హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్, మండల విద్యాధికారి శోభారాణి లు హాజరై జ్యోతి వెలిగించి ఆటలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి సమాజంలోని యువతకు 15 సంవత్సరాల లోపు పిల్లలకు బిపి, షుగర్ వ్యాధులు వ్యాపిస్తున్నాయని, అందుకని ప్రతి విద్యార్థి విద్యతో పాటు క్రీడల అభ్యాసము చేయాలని సూచించారు. క్రీడల్లో క్రీడాకారులు గెలుపు, ఓటమి లు సమానంగా భావించాలన్నారు.

**యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి...**

నేటి సమాజం యువత పై ఆధారపడి ఉన్నందున మత్తు పదార్థాలు వినియోగించకుండా దూరంగా ఉండాలని అన్నారు. దీనికి ముందు మత్తు పదార్థాలు వినియోగము పై జరిగే అనార్థాల పై విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట రూరల్ సిఐ కిషోర్, ఎస్ఐ తోట తిరుపతి, ట్రైనీ ఎస్ఐ భార్గవ్, కేరళ స్కూల్ కరస్పాండెంట్ మనోజ్, సేంట్ పీటర్స్ టౌన్ షిప్ జోసెఫ్, ట్రినిటీ స్కూల్ కరస్పాండెంట్ జాన్ థామస్, కేరళ మోడల్ స్కూల్ కరస్పాండెంట్ కృష్ణ కుమార్ తో విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన తోట శ్రీనివాస్

**సూర్య - మానకొండూర్ :**

మానకొండూరు టిడిపి మండల అధ్యక్షులు సీనియర్ నాయకులు తోట శ్రీనివాస్ మానకొండూర్ లో ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.బంజేరుపల్లి గ్రామానికి చెందిన సుమారు 50 మంది వివిధ పార్టీలకు చెందిన నాయకులు తోట శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.వీరికి ఎమ్మెల్యే సత్యనారాయణ కాంగ్రెస్ పార్టీ కండువా పార్టీలోకి ఆహ్వానించారు.అనంతరం ఎమ్మెల్యే సత్యనారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను చూసి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలోకి చేరుతున్నారని చెప్పారు.తోట శ్రీనివాస్ మిత్రుడు స్నేహశీలి తనతో పాటు చాలా కాలం పని చేసిన వ్యక్తి కాంగ్రెస్ పార్టీలోకి రావడం సంతోషదాయకమన్నారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో పార్టీ నాయకులు,కార్యకర్తలు అందరూ సమిష్టిగా కృషి చేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆయన సందర్భంగా కార్యకర్తలకు సూచించారు.వివిధ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రతి ఒక్క నాయకులకు కార్యకర్తలకు అనే సందర్భంగా అభినందనలు తెలియజేశారు.తోట రాములు, తోట పెద్ద శ్రీను,పొనగంటి శ్రీనివాస్, తోట వీరస్వమి,మడిపల్లి కుమార్,రాములు,గూడా శ్రీనివాస్, చెంద్రమోహన్, తోటి శ్రీనివాస్, నంబర్ శ్రీనివాస్, మడిపల్లి రాజిరెడ్డి, తోట సంపత్, దర్శనాల తిరుపతి, రవి,తోట సంతోష్,పచ్చునూరి నాగరాజు కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సత్య ప్రసన్నా రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్ మర్రి ఓదేలు, రామిడి తిరుమల్ రెడ్డి,నాయకులు నాగిశెట్టి రాజయ్య, ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి,మందల బక్కరెడ్డి,రేమిడి శ్రీనివాస్ రెడి,కొండ్ర సురేష్,దూలం దేవేంద్ర - వీరస్వామి, తదితరులు పాల్గొన్నారు...

# సైదాపూర్ మండలం (బోర్నపల్లి)గురుకుల బాలుర పాఠశాలలో డైట్ మెనూ ప్రారంభం

## - ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్ దొంత సుధాకర్

**సూర్య సైదాపూర్**

హాస్టళ్లలోని విద్యార్థులకు అందించే డైట్ చార్జీల పెంపు, కామన్ డైట్ మెనూ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మార్కెట్ కమిటీ చైర్మన్ గారు దొంత సుధాకర్ పాల్గొన్నారు. గురుకులాల్లో చదువుతున్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ విద్యార్థులకు బలమైన ఆహారం అందించడమే తమ ప్రభుత్వం లక్ష్యం అని, ఆ దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మన మంత్రి పొన్నం ప్రభాకర్ గారి సారథ్యంలో తెలంగాణ ప్రభుత్వం ముందుకు సాగుతోంది అని, గురుకుల పాఠశాలలో కొత్త డైట్ ప్రారంభం అనంతరం విద్యార్థులతో కలిసి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంత సుధాకర్ భోజనం చేశారు.ఈకార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు రాణి గారు, ఆర్.డి.ఓ హుజురాబాద్ రమేష్ బాబు గారు, పాఠశాల ఉపాధ్యాయులు సంబంధిత అధికారులు, విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# నూతన మెనూ ప్రారంభం

**సూర్య, వీణవంక**

తెలంగాణ రాష్ట్ర ప్రభు త్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రభుత్వ హాస్టళ్ళలో నూతనంగా ప్రవేశ పెట్టిన మెనూను శనివారం వీణవంకలోని ఎస్సీ హాస్టల్ లో వీణవంక ఎంపిడిఓ శ్రీధర్ ప్రత్యేక అధికారిగా పాల్గొని నూతన మెనూను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు, విద్యార్థుల తల్లి తండ్రులు, హాస్టల్ వార్డెన్, పంచాయతి కార్యదర్శి యశోద పాల్గొన్నారు.

# సేవ ద్వారానే వైద్యులకు ప్రజల్లో గుర్తింపు

## - జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**సూర్య సారంగాపూర్**

వైద్యులు ప్రజలకు సేవ చేయడం ద్వారానే గుర్తింపు లభిస్తుందని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. శనివారం సారంగాపూర్ మండలంలోని లక్ష్మీదేవి పల్లి గ్రామంలో 20 లక్షల రూపాయల నిధులతో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ పల్లె ధవాఖాన నిర్మాణానికి భూమి పూజ చేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోగం వచ్చాక చికిత్స కన్నా రోగం రాకుండా జాగ్రత్తలు ముఖ్యమన్నారు.టీకా ల విషయం లో ప్రజలు నిర్లక్ష్యం చేయకూడదన్నారు. గర్భిణీ స్త్రీలకు సాధారణ ప్రసవాల పట్ల వైద్యులు, ఆశా వర్కర్లు,తల్లి దండ్రులు అవగాహన కల్పించాలన్నారు.జగిత్యాల లో మెడికల్ కాలేజి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి కి రాష్ట్రం లోనే



మొదటి అనుమతి జగిత్యాల కు వచ్చిందని,14 కోట్ల తో క్రిటికల్ కేర్ యూనిట్ నిర్మాణ పనులు పూర్తి కావచ్చాయన్నారు.ప్రజల అవసరాల నిమిత్తం ప్రజల డబ్బు ప్రజలకు అభివృద్ధి కోసం నిధులు కేటాయించడం ప్రజా ప్రతినిధుల భాధ్యత అన్నారు.జగిత్యాల నియోజకవర్గం లో రాష్ట్రం లో ఎక్కడా లేని విధంగా 21 పల్లె దవాఖానా లు మంజూరు అయ్యాయని గుర్తు చేశారు. వైద్యానికి, విద్య కు హబ్ గా జగిత్యాల మారిందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపవైద్యాధికారి శ్రీనివాస్, తహసిల్దార్ జమీర్, ఎంపీడీవో గంగాధర్, మండల వైద్యాధికారిని రాధ, హెల్త్ అసిస్టెంట్ మోహన్ రెడ్డి, మండల గిర్ధవార్ వోగేటి భాస్కరరావు ,సారంగాపూర్ సింగిల్ విండో అధ్యక్షుడు ఏలేటి నరసింహ రెడ్డి,మండల నాయకులు గుర్రాల రాజేందర్ రెడ్డి,కోల శ్రీనివాస్,మాజీ జెడ్పిటిసి మేడిపల్లి మనోహర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ సొల్లు సురేందర్,సుధాకర్ రావు, మాజీ సర్పంచ్ తోడేటి శేఖర్ గౌడ్,మ్యకల శేఖర్, సాంబరి గంగాధర్,రమేష్,కొమురయ్య,ఆనంద్, సాంబరి మల్లేశం,అంజి,కొమురయ్య, పంచాయతీ రాజ్ ఏఈ రాజ మల్లయ్య, ఏఎన్ఎంలు సునీత,కవిత,ఆశా వర్కర్లు,ఆరోగ్య సిబ్బంది, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగానికి పెద్దపీట

**సూర్య, జమ్మికుంట రూరల్**

రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగానికి పెద్దపీట వేస్తుందని జమ్మికుంట మండల అభివృద్ధి అధికారి కే. భీమేష్ అన్నారు. జమ్మికుంట మండలంలోని గంగ్రపల్లి గురుకుల పాఠశాల, కళాశాలను శనివారం వారు సందర్శించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వసతి గృహాలు, గురుకుల పాఠశాలల్లో డైట్ చార్జీలు, కాస్మొటిక్ చార్జీలు పెంచినందున ఆ వివరాలను విద్యార్థులతో వారి తల్లిదండ్రులతో ఈ సమాచారం పంచుకోవడం మెనూ చార్ట్ నీ ప్రదర్శించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమ శిక్షణతో కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో గురుకులాలలో శిక్షణ పొందిన అధ్యాపకులు విద్యార్థులకు విద్యా బోధన చేస్తారని తెలిపారు. అదే విధంగా జమ్మికుంట పట్టణంలోని సోషల్ వెల్ఫేర్ కాలేజీ గర్ల్స్ హాస్టల్ సందర్శించి వసతులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యకాధికారి సోషల్ వెల్ఫేర్, బాలికల గురుకుల పాఠశాల కాలేజ్ గంగ్రపల్లి కాలేజి ప్రిన్సిపాల్ ఇందిరా, జమ్మికుంట హాస్టల్ వార్డెన్ సౌందర్య పాల్గొన్నారు.



## ఎమ్మెల్యేను కలిసిన జగిత్యాల టీఎన్జీవో కార్యవర్గం

**సూర్య జగిత్యాల అర్బన్**

టీఎన్జీవో జగిత్యాల జిల్లా అధ్య క్షులు మిర్యాల నాగేందర్ రెడ్డి జిల్లా కార్యదర్శి అమరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో టీఎన్జీవో నూతన కార్యవర్గం జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ని ఎమ్మెల్యే క్వార్టర్స్ లో శనివారం పుష్పగుచ్చం ఇచ్చి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ నూతన కార్యవర్గానికి శు భాకాంక్షలు తెలియజేస్తూ, ఉద్యోగులకు సంబంధించి పెండింగ్ డీఏలు మంజూరు పిఆర్సి అమలు, సిపిఎస్ రద్దుచేసి పాత పింఛన్ విధానం అమలుచేయుట, ఎంప్లాయిస్ హెల్త్ స్కీం అమలు వంటి ఉద్యోగుల ప్రయోజనాల గురించి ప్రభుత్వంతో మాట్లాడి పరిష్కరించే విధంగా చూస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి సాహెద్ బాబు, సహాధ్యక్షులు మహమూద్, ఉపాధ్యక్షులు రవిందర్, సంయుక్త కార్యదర్శులు రాజేందర్, మమత, సుగుణాకర్, మధుకర్, భువనేశ్వర్, హరిప్రసాద్, ఉద్యోగులు పాల్గొన్నారు.

## క్రెడిట్ కార్డులతో 36 లక్షలు డ్రా చేసి యువకుని పరార్

### - యువకుని ఇంటి ఎదుట బాధితుల ఆందోళన

**సూర్య జగిత్యాల**



అతనే క్రెడిట్ కార్డులు ఇప్పించి, అవసరం ఉందని కార్డు తీసుకొని డబ్బు స్వైప్ చేసుకుంటాడు. ఇలా ఒక్కరు కాదు ఇద్దరు కాదు 18 మంది వద్ద దాదాపు 36 లక్షలు కాజేసి పరారయ్యాడు ఓ యువకుడు. జగిత్యాల జిల్లా కేంద్రంలో ఈ ఘటన చోటు చేసుకోగా బాధితులంతా పోలీసులను ఆశ్రయించారు. జగిత్యాల పట్టణంలోని జాంబాగుకు చెందిన ఆదిత్య అనే యువకుడు జగిత్యాల పట్టణంలో బిగ్ సి అనే మొబైల్ షాప్ లో పనిచేస్తు న్నాడు. అతనితో పని చేస్తున్న వారి వద్ద నుంచి ఒకరికి తెలియకుండా ఒకరి వద్ద క్రెడిట్ కార్డులు తీసుకొని డబ్బులు స్వైప్ చేసుకున్నాడు. తోటివాడు ఇంట్లో అమ్మ నాన్నకు బాగా లేదంటే ఇచ్చామని, ఐదు నెలలుగా కనిపించడం లేదని బాధితులంతా ఆవేదన వ్యక్తం చేశారు. బాధితులు ఆదిత్య ఇంటి వద్ద శనివారం ఆందోళన చేశారు. అనంతరం జగిత్యాల పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## అయ్యప్ప పడి పూజలో పాల్గొన్న జువ్వాడి కృష్ణారావు

**సూర్య కోరుట్ల రూరల్**

మండలంలోని సంగేం గ్రామంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం అత్యంత వైభవో పేతంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు, పాల్గొని అయ్యప్ప స్వామికి పూజలు నిర్వహించారు . జువ్వాడి కృష్ణారావు, తో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పెరుమాళ్ళ సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీ సభ్యులు వెంకా గౌడ్, శంకర్ గౌడ్, రామ్చందర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో అరట్టు వేడుకలు

### - అయ్యప్ప స్వామికి మేళా తాళాలతో ఊరేగింపు

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలోని శ్రీ అయ్యప్ప స్వామి అరట్టు వేడుకలను శనివారం ఆల య నిర్వాహకులు, అయ్య ప్ప స్వాములు అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామిని అందంగా అలంకరించిన రథంపై మేళతాళాలతో, నృత్యాలతో భక్తి శ్రద్ధలతో సాంప్రదాయబద్ధంగా ఊరేగింపు నిర్వహించారు. రథం ముందు పేట తుళ్ళి చేస్తూ, భక్తులు మంగళ హారతులతో స్వాగతం పలుకుతూ మొక్కులు చెల్లించుకున్నారు. కొత్తపల్లిలోని శ్రీనాగేంద్ర స్వామి దేవాలయం వద్ద స్వామి వారికి పంచామృతాలతో అభిషేకించి చక్ర స్నానం చేయిం చారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు, ఆలయ పూజారులు, గురు స్వాములు, మాల ధారణ స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

## బేడ బుడగ జంగాలకు న్యాయం చేయాలి

### - సిరిపాటి వేణు

**సూర్య, హుజురాబాద్**



బేడ బుడగ జంగాలకు స్థలం ఉన్న వారికి ఆరు లక్షలు, స్థలం, ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇళ్లల్లో 40 శాతం కేటాయించి న్యాయం చేయాలని బేడ బుడగ జంగం జన సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిరిపాటి వేణు కోరారు. శనివారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబుకి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇల్లు కేటాయించడం జరిగిందని, ఈ సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గంలో పూరి గుడిసెలలో నివసిస్తున్న బేడ బుడగ జంగాలకు స్థలం ఉన్న వారికి ఆరు లక్షల రూపాయల చొప్పున 40 శాతం కేటాయించాల్సిందిగా కోరారు. స్థలం, ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇళ్లల్లో కూడా 40 శాతం కేటాయించాల్సిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ ప్రణవ్ బాబు తమ సమస్యను మంత్రులు, సీఎం రేవంత్ రెడ్డికి వివరించి నిరుపేద బేడ బుడగ జంగాలను ఆదుకోవాలని అన్నారు. గతంలో ఇచ్చిన పలు హామీలను కూడా నెరవేర్చి ఎస్సి ఉప కులాలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బేడ బుడగ జంగం నాయకులు పాల్గొన్నారు.

## నూతన మెనూ ప్రారంభం

**సూర్య, వీణవంక**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రభుత్వ హాస్టళ్ళలో నూతనంగా ప్రవేశ పెట్టిన మెనూను శనివారం వీణవంకలోని ఎస్సీ హాస్టల్ లో వీణవంక ఎంపిడిఓ శ్రీధర్ ప్రత్యేక అధికారిగా పాల్గొని నూతన మెనూను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు, విద్యార్థుల తల్లి తండ్రులు, హాస్టల్ వార్డెన్, పంచాయతి కార్యదర్శి యశోద పాల్గొన్నారు.

## టిపిసిసి డెలిగేట్ సుజిత్ ను కలిసిన రాయికల్ యూత్ కాంగ్రెస్ నాయకులు

**సూర్య, రాయికల్**



రాయికల్ మండల యూత్ కాంగ్రెస్ నూతన కమిటీ నాయకులు టీపీసీసీ డెలిగేట్ కాంగ్రెస్ నాయకులు సుజిత్ రావుని మెట్‌పల్లిలోని వారి నివాసం లో మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలుపుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సుజిత్ రావు పేర్కొన్నారు.ఇట్టి కార్యక్రమంలో రాయికల్ మండల యూత్ అధ్యక్షులు ఏలేటి జలంధర్ రెడ్డి,ఉపాధ్యక్షులు గా అబ్దుల్ మసూద్, జక్కుల సాగర్,గుమ్మడి సంతోష్,మండల్ జనరల్ సెక్రటరీ మహేష్,దుధాకర్, ప్రవళిక జిల్లా వైస్ ప్రెసిడెంట్ రాకేష్ నాయక్,జిల్లా జనరల్ సెక్రటరీ మహమ్మద్ షాకీర్,బొడ్డు గంగాధర్,అసెంబ్లీ నియోజకవర్గ వైస్ ప్రెసిడెంట్ గా భాపుర రాజీవ్, అసెంబ్లీ జనరల్ సెక్రటరీ బోధసు జలపతి, జాఫర్ ఇమ్రాన్ ఆశం తదితరులు పాల్గొన్నారు.

## మంగేళ వసతి గృహంలో కామన్ డైట్ మెనూ ప్రారంభించిన తహసీల్దార్

**సూర్య బీర్పూర్**



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలోని మంగేళలో గల గిరిజన సంక్షేమ బాలికల వసతి గృహంలో శనివారం కామన్ డైట్ మెనూ కార్యక్రమాన్ని ప్రత్యేకాధికారి, తహసీల్దార్ ముంతాజిబుద్దీన్ ప్రారంభించారు. గురుకుల పాఠశాలలో పారిశుధ్యం అమలు తీరు, బాత్ రూమ్ లు, మరుగుదొడ్లు, భోజన శాల, కిచెన్, స్టోర్ రూం లను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. అనంతరం విద్యార్థినులు, వారి తల్లిదండ్రులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమ అధికారిణి మాలతి, గ్రామ కార్యదర్శి, విద్యార్థినుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పెడిమల్ల రాజు కుటుంబాన్ని పరామర్శించిన పాత్రికేయులు

**సూర్య- కోరుట్ల**



మన్నెగూడెంకు చెంది న కోరుట్ల పాత్రికే యులు పెడిమల్ల రాజు, ప్రభాకర్ల మాతృమూర్తి గంగ బాయి అనారోగ్యంతో బాధపడుతు సోమవారం మృతి చెందగా శనివారం కోరుట్ల పాత్రికేయుల తోపాటు ప్రజా సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు పేట భాస్కర్ లు వారిని మన్నెగూడెంలో పెడిమల్ల కుటింబీకులను కలిసిన నాయకులు మృతికి గల కారణాలు అడిగి తెలుసుకొని పెడిమల్ల గంగాధర్ వారి సోదరులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈకార్యక్రమంలో డాక్టర్ బి సురేందర్ ,పాత్రికే యులు సామల్ల శ్రీనివాస్, ఉరుమడ్ల శ్రీనివాస్, హైమద్, కత్తిరాజు శంకర్ నాయకులు శనిగారపు రాజేష్,మనోజ్, శంభోజి మదు, మహారాజు, సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేసిన వాతావరణ నిర్ధారణ పథకం

## - నాబార్డ్ వారి సౌజన్యతో ఆరెంధ రైతుల సర్వతో ముఖ అభివృద్ధికి కృషి
## - నాబార్డ్ కరీంనగర్ క్లస్టర్ ఇంచార్జ్ ఎస్ జయ ప్రకాష్

**సూర్య మంథని**

వాతావరణ నిర్ధారణ పథకం రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయడంతోపాటు రైతుల సర్వతో ముఖ అభివృద్ధికి కృషి చేసినట్లు నాబార్డ్ కరీంనగర్ క్లస్టర్ ఇంచార్జ్ ఎస్ జయప్రకాష్ తెలిపారు.¬ ఎద్దపెల్లి జిల్లాలోని మంథని మండలంలోని అరెంద గ్రామంలో నాబార్డ్ వారి సౌజన్యంతో జనవికాస గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో వాతావరణ నిర్ధారణ పథకం అమలు పర్యవేక్షణను నాబార్డ్ కరీంనగర్ క్లస్టర్ ఇంచార్జ్ ఎస్ జయప్రకాష్ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా జయ ప్రకాష్ రైతులతో మాట్లాడుతూ నాలుగో విడతలో అమలు జరిగిన పనులు మల్చింగ్,పందిరి కూరగాయల సాగు,డ్రిప్పుల సాగు,వేసవి దుక్కులు ట్యాంక్ సేటు స్ప్రిన్లర్స్ వీటితోపాటు ఇంటిగ్రేటెడ్



ఫార్ములా సిస్టం కింద మేకలు కోళ్లు పండ్ల చెట్లు వీటితోపాటు మష్రూమ్ కల్టివేషన్ పుట్టగొడుగుల పెంపు చేస్తున్న రైతుతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. అలాగే వాటి ద్వారా ఏ విధంగా ఆదాయాన్ని పొందుతున్నారని రైతులను తెలుసుకున్నారు. అదేవిధంగా అగ్రిటూల్ బ్యాంకు ద్వారా వచ్చిన రెండు పవర్ టిల్లర్లను అవి క్షేత్రస్థాయిలో పని చేస్తున్న విధానాలను రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంలో ఐఎఫ్ఎస్సి రైతు లచ్చయ్య ద్వారా ఇంటిగ్రేటెడ్ ఫార్మింగ్ సిస్టం ద్వారా అతను పొందుతున్న ఆదాయాన్ని తెలుసుకోని,అలాగే జీరో బడ్జెట్ నేచురల్ ఫామింగ్ ద్వారా మిర్చి సాగు చేస్తున్న రైతులను,మల్చింగ్ వేసుకున్న రైతులతో పాటు పందిరి కూరగాయలు సాగు చేస్తున్న నాగుల శేఖర్ రైతును సంవత్సర ఆదాయాలను అడిగి సూచనలు సలహాలు చేశారు. ఈ కార్యక్రమం ద్వారా మేము లబ్ధి పొందినామని రైతులు నాబార్డ్ ఏజీఎంకు వివరించారు. అలాగే ఈ కార్యక్రమంలో జన వికాస గ్రామీణ అభివృద్ధి సంస్థ కార్యదర్శి జనవికస ప్రోగ్రాం కోఆర్డినేటర్ రాజు,వి డబ్ల్యూ సి చైర్మన్ శ్రీనివాస్,వి డబ్ల్యూ సి మెంబర్ జనార్ధన్ రెడ్డి వీరితోపాటు కేశెట్టి శ్రీనివాస్ జాడి భూమయ్య,ఎస్ తిరుపతి మొదలగు రైతులుతదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బాలుర వసతి గృహంలో డైట్ మెను ను ప్రారంభించిన తహశీల్దార్ రవికాంత్

**సూర్య ఎండపల్లి**




మండల కేంద్రంలోని బాలుర వసతి గృహంలో మండల తహశీల్దార్ రవికాంత్ పాల్గొని నూతన డైట్ మెను (జాబితా) ను ప్రారంభించారు,కొత్త డైట్ ప్రారంభం అనంతరం విద్యార్థులతో కలిసి తహశీల్దార్ రవికాంత్ పిల్లలతో కలిసి భోజనం చేశారు. అనంతరం తహశీల్దార్ రవికాంత్ మాట్లాడుతూ,పేద వర్గాల విద్యార్థులకు పోషకాహారం అందించడానికి సంక్షేమ వసతి గృహాలలో కొత్త ఆహార మెనూ వల్ల విద్యార్థులకు పోషకాహారంతో పాటు రుచికరమైన భోజనం అందించాలనే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం డైట్, కాస్మోటిక్, 3-7 తరగతుల వారికి 950 నుండి 1330 వరకు,అలాగే 8-10 తరగతుల వారికి1100 -1540 వరకు, డైట్ చార్జీలను పెంచడం జరిగిందని తెలిపారు ప్రభుత్వం పెంచిన నూతన డైట్ మెను పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ వసతి గృహ సంక్షేమ అధికారి అప్సర్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పార్టీని బలోపేతం చేయడానికే బూత్ కమిటీల నియామకం.

## - బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి సుభాష్

**సూర్య - కథలాపూర్**



బూత్ కమిటీల నియామకం ద్వారా బిజెపి పార్టీని మరింత బలోపేతం చేయడానికి దోహద పడుతుందని రాష్ట్ర బిజెపి అధికార ప్రతినిధి ఎన్ ఎస్ సుభాష్ అన్నారు. శనివారం మండలంలోని దులూరు, తాండ్రియల గ్రామాల్లో కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షుడు కొడిపల్లి గోపాల్ రెడ్డి, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు నరెడ్ల రవి, బి జె వై ఎం జిల్లా ఉపాధ్యక్షుడు మల్యాల మారుతి ఆధ్వర్యంలో బూత్ కమిటీ అధ్యక్షులను నియమించా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ నేతృత్వంలో పార్టీని బలోపేతం చేసి రానున్న ఎన్నికలలో బిజెపి జెండాను ఎగురవేయడా నికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని సూచించారు. దులూరు , తాండ్రియల గ్రామ బూత్ కమిటీల అధ్యక్షులుగా చందనగిరి రాజేష్, క్యాత%శీ% జలంధర్ రెడ్డి, వేముల వాడ వెంకటేష్, పుంద్ర మిన్ రెడ్డి, తాండ్రియల బూత్ అధ్యక్షులుగా నియమించారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్,సీనియర్ నాయకులు రాచమడుగు వెంకటేశ్వర రావు, మాజీ సర్పంచ్ లక్ష్మీ నర్సయ్య, రాజారెడ్డి, జనార్ధన్ రెడ్డి, జగన్, గంగాధర్ నాయకులు ఉన్నారు.

# సింగరేణి మహిళలకు ఈ నెల 18 నుంచి ఆటల పోటీలు

## -ఆర్జీ-3 అధికార ప్రతినిధి సుదర్శనం

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలలో సింగరేణి ఉద్యోగుల కుటుంబ మహిళలకు దీపాలంకరణ పోటీలు, ఆటల పోటీలు, ఉత్తమ పర్యావరణహిత గృహాలంకరణ పోటీలు నిర్వహించడం జరుగుతుందని ఏరియా అధికార ప్రతినిధి బి.సుదర్శనం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 18 న మధ్యాహ్నం 3:30 గంటలకు స్థానిక రాణి రుద్రమ దేవి క్రీడా ప్రాంగణంలోని సి.ఇ.ఆర్. క్లబ్ నందు సింగరేణి ఉద్యోగుల కుటుంబ మహిళలకు ఆటల పోటీలు,19 న మధ్యాహ్నం 3:30 గంటలకు మహిళా ఉద్యోగులకు జీఎం కార్యాలయ ఆవరణలో ఆటల పోటీలు, ఈ నెల 20 న ఉదయం 9 గంటలకు సెంటినరీ కాలనీ డిస్పెన్సరీ ప్రాంగణంలో సింగరేణి ఉద్యోగుల కుటుంబాల చిన్నారులకు వెల్ బేబీ షో పోటీలు, అదే రోజు మధ్యాహ్నం 3:30 గంటలకు స్థానిక కమ్యూనిటీ హాల్ నందు దీపాలంకరణ పోటీలు నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు. వెల్ బేబీ షో పోటీలలో పాల్గొనేవారు డిస్పెన్సరీ కార్యాలయం నందు సంప్రదించి చిన్నారుల టీకాల కార్డు తో పాటు, ఉద్యోగి గుర్తింపు కార్డు అందజేసి నమోదు చేయించుకోవాలని కోరారు. ఉత్తమ పర్యావరణహిత గృహాలంకరణ పోటీలలో పాల్గొను ఉద్యోగులు ఈ నెల 19వ తేదీన సాయంత్రం 5.00 గంటల లోపు జి.యం. కార్యాలయంలోని పర్సనల్ విభాగం నందు సంప్రదించి వారి పేరు, క్వార్టర్ వివరాలతో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని కోరారు. ఈ నెల 23 న ఉదయం 9 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు స్థానిక రాణి రుద్రమ దేవి క్రీడా ప్రాంగణం నందు నిర్వహించనున్న సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు సింగరేణి ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో హాజరై వేడుకలను విజయవంతం చేయాలని కోరారు.

# ఎమ్మెల్యే యేన్నం శ్రీనివాస్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం

**సూర్య కొడిమ్యాల**

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలో శనివారం మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి దిష్టిబొమ్మను దళిత బహుజన నాయకులు దగ్ధం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలు ఘనంగా జరుపుకునే బతుకమ్మ పండుగను కేవలం అగ్రవర్ణాలు మాత్రమే జరుపుకుంటారని బతుకమ్మను దళిత బహుజనులు జరుపుకోరని అవమానించినందుకు నిరసనగా దిష్టిబొమ్మను దహనం చేసినట్లు తెలిపారు. దళితులకు క్షమాపణ చెప్పకపోతే తీవ్ర పరిణా మాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. కాగా దిష్టిబొమ్మ దహనాన్ని స్థానిక ఎస్ఐ సందీప్ అడ్డుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాచకొండ చంద్రమోహన్,సురుగు శ్రీనివాస్, కొత్తూరి స్వామి,బోగ రాకేష్, అంజన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



# అయినవోలు మల్లికార్జున స్వామి జాతరలో అన్నదానం

**సూర్య ఇబ్రహీంపట్నం**



ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని శ్రీ అయినవోలు మల్లికార్జున స్వామి ఆలయ ప్రాంగణం లోని జాతరలో భాగంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. యాదవ్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారికి మొక్కులు చెల్లించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అలాగే కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు జువ్వడి కృష్ణ రావు మల్లన్నను దర్శించుకున్నారు యాదవ సంఘ సభ్యులు అయనను శాలువాతో ఆత్మీయ సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బొరిగం రాజు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూడ శ్రీకాంత్ రెడ్డి, టీజేఎస్ నాయకుడు కంతి మోహన్ రెడ్డి, అఖిల భారత యాదవ మహాసభ జిల్లా యూత్ అధ్యక్షులు రెబ్బటి రాజశేఖర్ యాదవ్, రెబ్బటి రాజేందర్ యాదవ్, రెబ్బటి మల్లయ్య యాదవ్, గనవేణి అశోక్ యాదవ్, ముద్దం మల్లయ్య, పంతంగి వెంకటేష్ యాదవ్, రెబ్బటి రంజిత్ యాదవ్, ముక్కెర వేణుగోపాల్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, రమేష్ యాదవ్ మరియు సంగ సభ్యులు యూత్ సభ్యులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

# ప్రజల భాగస్వామ్యం తోనే పట్టణం అభివృద్ధి

## - ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

**సూర్య జగిత్యాల అర్బన్**



ప్రజల భాగస్వామ్యం తోనే పట్టణం అభివృద్ధి సాధ్యపడుతుందని ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ అన్నారు. శనివారం జగిత్యాల పట్టణంలో 31 వ వార్డులో 10 లక్షలతో సీసీ రోడ్డు పనులకు మున్సిపల్ చైర్మన్ అడువల జ్యోతి లక్ష్మణ్ తో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జగిత్యాల పట్టణం లో 5 కొట్లు బాకాయి నిదులు మంజూరు చేశాం, 50 లక్షల మజిద్ బకాయి బిల్లులు మంజూరు చేశాం అన్నారు. లేఅవుట్ ప్రకారం నిర్మాణాలు చేపట్టాలని టెండర్ వేసి కాంట్రాక్టు చేయని కాంట్రాక్టర్ లకు నోటీస్ ఇవ్వాలని పనులు అయ్యే విధంగా చొరవ తీసుకోవాలని కమిషనర్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, కమిషనర్ చిరంజీవి ,స్థానిక కౌన్సిలర్ అజార్, ఏ ఈ శరన్, ముజీబ్, దుమాల రాజ్ కుమార్, అరిఫ్,అహమ్మద్,, షకీర్, ఫిరోజ్, కుతుబ్, ఖలీం, యసర్, సుభాన్, కౌన్సిలర్ లు రాము,పిట్ట ధర్మరాజు, కూతురు రాజేష్,నాయకులు డిష్ జగన్, కూతురు శేఖర్, కో ఆప్షన్ సభ్యులు, నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

# మాజీ ఎంపిపిని పరమార్శించిన మాజీ ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు

**సూర్య - కథలాపూర్**



మండలంలోని గంబీర్ పూర్ లో శనివారం మాజీ ఎంపిపి జవ్వాజి రేవతిని మాజీ ఎంపి, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినిపల్లి వినోద్ కుమార్,మార్క్ ఫెడ్ మాజీ అధ్యక్షుడు లోక బాపురెడ్డి లు పరామర్శించారు. ఆమే భర్త గణేష్ మృతికి గల కారణాలను అడిగి తెలుసుకొని తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆనంతరం భూషణ్ రావు పేట గ్రామంలో ఇటీవల సౌదీ లో మరణించిన దీ కొండ సురేష్ కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ ఒద్దినేని హరిచరణ్ రావు, గంబీర్ పూర్ పాక్స్ చైర్మన్ దాసరి గంగాధర్, వైస్ ఎంపిపి గంద్ర కిరణ్ రావ్, మాజీ ఎంపిటిసి కొండ ఆంజనేయులు, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ సోమా దేవేందర్ రెడ్డి , పాక్స్ వైస్ చైర్మన్ శీలం మోహన్ రెడ్డి, పాక్స్ వైస్ చైర్మన్ మిట్ట పెల్లి లక్ష్మి గంగారెడ్డి, పోతు రాజ శేఖర్, బి ఆర్ ఎస్ పార్టీ మాజీ మండల శాఖ అధ్యక్షులు కల్లెడ శంకర్, బద్ధం మహేందర్, నస్కురి భాస్కర్, చెన్నవేణి సాగర్ రావు,ముస్కు శ్రీనివాస్, కాల్వ సత్యనారాయణ, తుర్తి దేవేందర్,పడాల భూమేష్ తదితరులు ఉన్నారు.

# సురేందర్ రెడ్డికి సన్మానం

**సూర్య, వీణవంక**



వీణవంక మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ఎన్నికైన శీలం సురేందర్ రెడ్డి ని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు.

# కేటీఆర్ ను అరెస్టు చేస్తే కాంగ్రెస్ నాయకుల నిలదీత

## - ప్రశ్నిస్తే అనిచివేత - హాస్టల్ విద్యార్థుల సమస్యల పరిష్కారం కై త్వరలో హాస్టల్ నిద్ర

## - ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

**సూర్య, హుజురాబాద్**

రాష్ట్ర ప్రభుత్వ నియంతృత్వ విధానాలను, అణచివేత ధోరణలను నిరంతరం నిరసిస్తూ ఉన్న బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను అరెస్ట్ చేయాలని ప్రభుత్వం ప్రయత్నిస్తుందని, అరెస్టు చేస్తే ఎక్కడికక్కడ కాంగ్రెస్ నాయకులను నిలదీత కార్యక్రమం ఉంటుందని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. శనివారం హుజురా బాద్ లోని ఆయన నివాసంలో విలేకరులతో మాట్లాడుతూ కేసులు పెట్టిన, జైల్లో పెట్టిన, ప్రాణం తీసిన సరే ప్రజల గొంతుకనవుతానని అన్నారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే కేసులు పెడతారా. ...? ఓటు వేసిన పాపానికి లగచర్ల రైతులను జైల్లో పెడతారా అని ఆయన ప్రశ్నించారు. కేటీఆర్ ని అరెస్టు చేయాలని చూస్తే రాష్ట్రం అగ్ని గుండం అవుతుందని ఆయన హెచ్చరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనపై ఎన్ని కేసులు పెట్టిన, జైల్లో పెట్టిన చివరకు తన ప్రాణం తీసిన తెలంగాణ ప్రజల తరపున గొంతుకనవుతానని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించి కాంగ్రెస్ ప్రభుత్వం తమ ఇష్టానుసారంగా పరిపాలన కొనసాగిస్తుంటే ప్రశ్నించిన వారిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేసులు పెట్టిస్తున్నా రని, కాంగ్రెస్ పాలనలో ప్రశ్నించే హక్కు లేనట్టుగానే వారి వ్యవహారం ఉందని అన్నారు. లగచర్ల రైతులు ప్రభుత్వానికి తమ భూమిని ఇవ్వమంటూ వేడుకున్నప్పటికి వినకుండా దౌర్జన్యంగా ప్రభుత్వం పేదల భూములు లాక్కుంటూ ఎదురు తిరిగిన వారిని అరెస్టులు చేయించి జైల్లో వేయించడం సిగ్గుచేటు అన్నారు. లఘుచర్ల రైతులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఓటు వేసినందుకు అన్ని విధాలా అండగా ఉండాల్సి



ంది మర్చిపోయి వారిని జైల్లో పెట్టిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వంపై విమర్శలు చేసే వారందరిని అరెస్టు చేస్తున్నారని, తెలంగాణ రాష్ట్రాన్ని ఐటి రంగంలో అభివృద్ధి చెందేలా చేసిన కేటీఆర్ ను చూసి రాష్ట్రాన్ని ఎలా అభివృద్ధి చేయాలో నేర్చుకోవాలని సూచించారు. హుజురాబాద్ నియోజకవర్గంలోని దళిత కుటుంబాలకు రెండో విడత రాలేదంటూ తమ నిరసన తెలిపేందుకు వచ్చిన దళిత మహిళలపై కేసులు పెట్టించి, వారితో అసభ్యంగా ప్రవర్తించే విధానం హేయనియమన్నారు. వారం రోజుల్లో దళిత బంధుపై ఎస్సీ కమిషన్ కు ఫిర్యాదు చేస్తామని, కమిషనర్ ను కూడా హుజురాబాద్ కు రావాల్సిందిగా ఆహ్వానిస్తామని అన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని, ప్రభుత్వంపై మాట్లాడితే తనపై 30 కేసుల వరకు నమోదు చేశారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 420 హామీలను వెంటనే నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చకుంటే ఎన్ని కేసులు పెట్టిన భయపడేది లేదని ఖచ్చితంగా నిలదీస్తామని అన్నారు. ప్రభుత్వం తన ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నారని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసేందుకు వెళితే తిరిగి తనపై కేసులు పెట్టడం దారుణం అన్నారు. హీరో అల్లు అర్జున్ ఒక వేదికపై ముఖ్యమంత్రి పేరు ప్రస్తావించే క్రమంలో పేరు గుర్తుకు రాకపోతే దానిని పరిగణలోకి తీసుకొని కావాలనే ముఖ్యమంత్రి హీరో అల్లు అర్జున్ ను అరెస్టు చేయించారని అన్నారు. సరైన సమయంలో బెయిల్ ఇచ్చినప్పటికి, కోర్టు ఆదేశాలను కూడా లెక్క చేయకుండా అల్లు అర్జున్ జైల్లో ఉంచడం సిగ్గుచేటు అన్నారు. హుజురాబాద్ లో కూడా హైడ్రా అంటూ అధికారులు సర్వే చేస్తున్నారని, హైడ్రా పేరుతో పేదవారి ఇంటిని కూల్చే ప్రయత్నం చేస్తే ఏ ఒక్క అధికారి కూడా బయటకి వెళ్ళరని హెచ్చరించారు. తన గొంతులో ప్రాణం ఉండగా హుజురాబాద్ లోని ఒక్క ఇంటిలోని ఇటుకను కూడా తీయనీయనని హామీ ఇచ్చారు. హైడ్రా పేరుతో ఎవరికైనా నోటీసులు వస్తే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని, అవసరమైతే అక్కడే పడుకుంటానని హామీ ఇచ్చారు. తన ప్రాణం పోయినా హైడ్రాని హుజురాబాద్ లో అమలు చేయనివ్వను అన్నారు. అదే విధంగా ఆశా వర్కర్లను కూడా ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వం చేస్తున్న ప్రజావ్యతిరేక విధానాలు వెంటనే మానుకోవాలని ఆయన అన్నారు. గురుకుల విద్యార్థుల సమస్యలు తెలుసుకోవడం కోసం అసెంబ్లీ సమావేశాల తర్వాత హాస్టల్ నిద్ర చేస్తానని ఆయన అన్నారు. ఈ సమావేశంలోఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్, రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్, సింగిల్ విండో చైర్మన్ ఎడవెల్లి కొండాల్ రెడ్డి, పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, గందె శ్రీనివాస్, మండల అధ్యక్షుడు డాక్టర్ ఐలయ్య, కౌన్సిలర్లు తాళ్లపల్లి శ్రీనివాస్, ప్రతాప తిరుమల్ రెడ్డి, అపరాధ ముత్యం రాజు, ఇమ్రాన్, కొండ్ర నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు క్రీడలతోనే ఆరోగ్యం

**సూర్య, వీణవంక**



విద్యార్థులు విద్యతో పాటు క్రీడల వలన ఆరోగ్యంగా ఉంటారని హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జీ అన్నారు. శనివారం వీణవంక మండలంలోని చల్లూరు గ్రామం లోని అల్ఫ్రెడ్ నోబెల్ ఇంగ్లీష్ మీడి యం హైస్కూల్ ఆధ్వర్యంలో ట్రినిటీ ఇంటర్ స్కూల్ ఆటల పోటీ లు ఏర్పాటు చేయగా దీనికి ముఖ్య అతిథిగా హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్, మండల విద్యాధికారి శోభారాణి లు హాజరై జ్యోతి వెలిగించి ఆటలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి సమాజంలోని యువతకు 15 సంవత్సరాల లోపు పిల్లలకు బిపి, షుగర్ వ్యాధులు వ్యాపిస్తున్నాయని, అందుకని ప్రతి విద్యార్థి విద్యతో పాటు క్రీడల అభ్యాసము చేయాలని సూచించారు. క్రీడల్లో క్రీడాకారులు గెలుపు, ఓటమి లు సమానంగా భావించాలన్నారు.

**యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి...**

నేటి సమాజం యువత పై ఆధారపడి ఉన్నందున మత్తు పదార్థాలు వినియోగించకుండా దూరంగా ఉండాలని అన్నారు. దీనికి ముందు మత్తు పదార్థాలు వినియోగము పై జరిగే అనార్థాల పై విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట రూరల్ సిఐ కిషోర్, ఎస్ఐ తోట తిరుపతి, ట్రైనీ ఎస్ఐ భార్గవ్, కేరళ స్కూల్ కరస్పాండెంట్ మనోజ్, సేంట్ పీటర్స్ టౌన్ షిప్ జోసెఫ్, ట్రినిటీ స్కూల్ కరస్పాండెంట్ జాన్ థామస్, కేరళ మోడల్ స్కూల్ కరస్పాండెంట్ కృష్ణ కుమార్ తో విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన తోట శ్రీనివాస్

**సూర్య - మానకొండూర్ :**

మానకొండూరు టిడిపి మండల అధ్యక్షులు సీనియర్ నాయకులు తోట శ్రీనివాస్ మానకొండూర్ లో ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.బంజేరుపల్లి గ్రామానికి చెందిన సుమారు 50 మంది వివిధ పార్టీలకు చెందిన నాయకులు తోట శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.వీరికి ఎమ్మెల్యే సత్యనారాయణ కాంగ్రెస్ పార్టీ కండువా పార్టీలోకి ఆహ్వానించారు.అనంతరం ఎమ్మెల్యే సత్యనారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను చూసి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలోకి చేరుతున్నారని చెప్పారు.తోట శ్రీనివాస్ మిత్రుడు స్నేహశీలి తనతో పాటు చాలా కాలం పని చేసిన వ్యక్తి కాంగ్రెస్ పార్టీలోకి రావడం సంతోషదాయకమన్నారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో పార్టీ నాయకులు,కార్యకర్తలు అందరూ సమిష్టిగా కృషి చేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆయన సందర్భంగా కార్యకర్తలకు సూచించారు.వివిధ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రతి ఒక్క నాయకులకు కార్యకర్తలకు అనే సందర్భంగా అభినందనలు తెలియజేశారు.తోట రాములు, తోట పెద్ద శ్రీను,పొనగంటి శ్రీనివాస్, తోట వీరస్వామి,మడిపల్లి కుమార్,రాములు,గూడా శ్రీనివాస్, చెంద్రమోహన్, తోటి శ్రీనివాస్, నంబర్ శ్రీనివాస్, మడిపల్లి రాజిరెడ్డి, తోట సంపత్, దర్శనాల తిరుపతి, రవి,తోట సంతోష్,పచ్చునూరి నాగరాజు కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సత్య ప్రసన్నా రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్ మర్రి ఓదేలు, రామిడి తిరుమల్ రెడ్డి,నాయకులు నాగిశెట్టి రాజయ్య, ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి,మందల బక్కరెడ్డి,రేమిడి శ్రీనివాస్ రెడి,కొండ్ర సురేష్,దూలం దేవేంద్ర - వీరస్వామి, తదితరులు పాల్గొన్నారు...

# సైదాపూర్ మండలం (బోర్నపల్లి)గురుకుల బాలుర పాఠశాలలో డైట్ మెనూ ప్రారంభం

## - ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్ దొంత సుధాకర్



**సూర్య సైదాపూర్**

హాస్టళ్లలోని విద్యార్థులకు అందించే డైట్ చార్జీల పెంపు, కామన్ డైట్ మెనూ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మార్కెట్ కమిటీ చైర్మన్ గారు దొంత సుధాకర్ పాల్గొన్నారు. గురుకులాల్లో చదువుతున్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ విద్యార్థులకు బలమైన ఆహారం అందించడమే తమ ప్రభుత్వం లక్ష్యం అని, ఆ దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మన మంత్రి పొన్నం ప్రభాకర్ గారి సారథ్యంలో తెలంగాణ ప్రభుత్వం ముందుకు సాగుతోంది అని, గురుకుల పాఠశాలలో కొత్త డైట్ ప్రారంభం అనంతరం విద్యార్థులతో కలిసి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంత సుధాకర్ భోజనం చేశారు.ఈకార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు రాణి గారు, ఆర్.డి.ఓ హుజురాబాద్ రమేష్ బాబు గారు, పాఠశాల ఉపాధ్యాయులు సంబంధిత అధికారులు, విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సిఆర్ఎంఎఫ్ చెక్కుల పంపిణీ

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ నియోజకవర్గంలోని పలు మండలాలకు చెందిన పలువురికి శనివారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో హుజు రాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వి. ప్రణవ్ బాబు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. అన్ని విధాల అభాగ్యులను ప్రభుత్వం ఆదుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ నియోజకవర్గంలోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ప్రణవ్

**సూర్య, వీణవంక**



ఇటీవల అనారోగ్యానికి గురై చికిత్స నిమిత్తం తెలంగాణ ప్రభుత్వానికి హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు వద్ద దరఖాస్తు చేసుకోగా వారికి రాష్ట్ర ప్రభుత్వం నుండి మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో చెక్కులు రావడం జరిగింది. వీణవంక మండలంలోని ఎలబాక గ్రామానికి చెందిన తెడ్ల అశోక్ (20వేలు), లస్మక్కపల్లి గ్రామానికి చెందిన బొంకూరి రాజయ్యకు (60 వేలు), ఘన్ముకుల గ్రామానికి చెందిన గుడిపాటి జన్నమ్మ (35వేలు), కొలిపాక లచ్చమ్మ (60వేలు) లను హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు చేతుల మీదుగా చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి. సాహెబ్ హుస్సేన్, నాయకులు కట్కూరి ఉపేందర్ రెడ్డి, గెల్లు శ్రీనివాస్ యాదవ్, కంకణాల జగదీశ్వర్ రెడ్డి, గొట్టె రాజయ్య, మార్కెట్ డైరెక్టర్ నల్లగొని సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# పాటల పల్లకిలో 32 గంటలు దగా పడ్డ కళాకారుల డప్పుల మోత

**సూర్య, వీణవంక**

ఈనెల 12, 13 తేదీలలో తెలంగాణ ప్రజా కవి, గాయకులు నేర్నాల కిషోర్ ఆధ్వర్యంలో సుందరయ్య విజ్ఞాన కేంద్రం, బాగ్ లింగంపల్లి, హైదరాబాద్ లో పాటల పల్లకిలో 32 గంటలు దగాపడ్డ కళాకారుల డప్పుల మోత కార్యక్రమాన్ని నిర్వహించి తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాల నిరుద్యోగ కళాకారుల 10 సంవత్సరాల గోసలు, తెలంగాణ ఉద్యమంలో కవులు, కళాకారుల ప్రాముఖ్యతను, గత ప్రభుత్వంలో కళాకారులకు జరిగిన అన్యాయాలను తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ సాంస్కృతిక సేన అధ్యక్షులు చక్రాల రఘు, తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్ పర్సన్ డాక్టర్ వెన్నెల గద్దర్ లు హాజరై కళాకారుల పక్షాన నిలబడి ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి కళాకారులకు ఉద్యోగాలు ఇచ్చి వారికి న్యాయం చేయాలని విన్నవిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి వీణవంక మండలం నుండి దాసారపు సమ్మన్న, గోనెల సమ్మన్న ముదిరాజ్ కవి, గాయకులు హాజరై తెలంగాణ ఉద్యమంలో వీణవంక మండల కళాకారులు (గణేష్ కళాబృందం మల్లారెడ్డిపల్లి) రాష్ట్ర సాధన కోసం తమ మాట, పాట, ఆట, ధూంధాంలతో ఎంతో కృషి చేశారని, అయినా గత ప్రభుత్వం ఏ ఒక్కరికి కూడా ఉద్యోగం ఇవ్వలేదని, తమ ఆవేదనను మాట పాటల ద్వారా వెళ్ళబోసుకున్నారు. ఇప్పటికైనా ఈ ప్రజా ప్రభుత్వం నిజమైన తెలంగాణ ఉద్యమ కళాకారులను గుర్తించి ఉద్యోగాలు ఇచ్చి కళాకారుల కుటుంబాలకు అండగా నిలిచి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

